జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 06, మే 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం










# కొంపలో కుంపటి!

- జగన్ పార్టీకి కుటుంబపోరు
- జగన్‌పై చెల్లెళ్ల తిరుగుబాటు
- షర్మిల ప్రశ్నలకు జగన్ ఉక్కిరిబిక్కిరి
- వివేకా హంతకులకు జగనన్న రక్షకుడంటూ నిందలు
- జగనన్నకు మెదడు పనిచేయడం లేదంటూ వ్యంగ్యాస్త్రాలు
- బూడి ముత్యాలనాయుడికి ఓటేయద్దన్న సొంత కొడుకు
- మా నాన్నకు ఓటేయద్దని రోడ్డెక్కిన పుత్రరత్నం
- మా నాన్నను నమ్మవద్దన్న ముద్రగడ కూతురు క్రాంతి చైతన్య
- పవన్‌కు చేయెత్తి జైకొట్టిన ముద్రగడ కూతురు
- అంబటి నీచుడు, నికృష్టుడంటూ సొంత అల్లుడి తిట్లపురాణం
- ముద్రగడ బిడ్డ, అంబటి అల్లుడి వీడియోలతో 'ఫ్యాను' ఉక్కిరిబిక్కిరి

(మార్తి సుబ్రహ్మణ్యం)

**ఎవరైనా ఇంట గెలిచి రచ్చ గెలుస్తుంటారు. కానీ జగనన్న ప్రభుత్వ పాలసీ మాదిరిగానే పూర్తి రివర్సు. రచ్చ గెలిచి, ఇంట ఓడి రోడ్డున పడుతున్న విషాదం. వైసీపీ అధినేత జగనన్న పులివెందుల నుంచి సత్తెనపల్లి అంబటి రాంబాబు వరకూ... అనకాపల్లి బూడి ముత్యాలనాయుడు నుంచి పిఠాపురం ముద్రగడ పద్మనాభం వరకూ.. అందరికీ కొంపలో కుంపట్లే! ఈ కుటుంబ కొట్లాటలు రోడ్డెక్కడంతో ఫ్యాను ఉక్కిరిబిక్కిరవుతోంది. కంపకొల్లేరయిన వైనం, అధికారపార్టీకి అవస్థలు తెచ్చిపెడుతోంది. ఇదీ.. మండు వేసవిలో వైసీపీ నేతల కొంపలో కాలుతున్న కుంపటి కథ!**

కొంపకొల్లేరయింది.. కొంపలో కుంపటి అని పాతకాలంలో తరచూ వినిపించే సామెతలు. అవి ఇప్పుడు ఎన్నికల సమయంలో, వైసీపీ కొంపను కొల్లేరుచేస్తున్నాయి. పార్టీ అగ్రనేతలు– మంత్రులు– చివరాఖరకు పార్టీ అధినేత ఇంట్లోనే కొట్లాటల కొలిమి అధికారపార్టీకి వేడిపుట్టిస్తోంది.

స్వయంగా పార్టీ అధినేత జగనన్న ఇంట్లోనే కొట్లాట కొలిమి రాజుకుంది. సొంత చెల్లి షర్మిల– చిన్నాన్న కూతురు డాక్టర్ సునీత.. జగనన్నకు వ్యతిరేకంగా రోడ్డెక్కారు. మిగతా.. 2లో



# వచ్చేది ఎన్డీయేనే...
# ప్రధాని మళ్లీ మోదీనే...

- రాష్ట్రంలో ధర్మాన్ని గెలిపించేందుకు అంతా సిద్ధమవ్వాలి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తాం
- పోలవరం పూర్తి చేసి హంద్రీనీవాతో అనంతపురంలో ప్రతి ఎకరాకు నీళ్లిస్తాం
- పోలవరం పూర్తిపై ప్రధాని మోదీ, కేంద్రంమంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు
- మన భూములపై హక్కు లేకుండా చేయాలని జగన్ కుట్ర
- భూమి అమ్ముకోవాలన్నా జగన్ అనుమతి కావాలంట
- ధర్మవరం ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు

ధర్మవరం, మహానాడు:
రాష్ట్రంలో, దేశంలో వచ్చేది ఎన్డీయే ప్రభుత్వమేనని..మళ్లీ ప్రధానిగా మోదీ వస్తారని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ధర్మాన్ని గెలిపించేందుకు అంతా సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. ఆదివారం ధర్మవరం ప్రజాగళం సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ ధర్మవరం ప్రజలను చూస్తుంటే ఎండలే భయపడు తున్నాయి. కూటమి కార్యకర్తలతో ధర్మవరం దద్దరిల్లింది. ప్రజలు అభివృద్ధి దిశగా అడుగులు వేసి రాష్ట్రాన్ని కాపాడుకోవాలి. దుర్మార్గుడు జగన్‌రెడ్డిని శాశ్వతంగా ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు.

**మూడు రాజధానుల పేరుతో అమరావతి నాశనం**

జగన్ రెడ్డి మూడు రాజధానుల పేరుతో అమరావతిని విధ్వంసం చేశాడు. మూడు ముక్కలాటతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశాడు. ఎన్నికల తర్వాత కేంద్ర సాహకారంతో అమరావతిని రాజధానిగా చేసి రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా నిలబెట్టే బాధ్యత నాది. అమరావతిని అభివృద్ధి చేసే మిగతా.. 8లో



# చీర కట్టుకుని బస్సెక్కి చూడు కేటీఆర్...

- టిక్కెట్ అడగకుంటే కాంగ్రెస్ అమలు చేసినట్లే
- అలంపూర్ జనజాతర సభలో సీఎం రేవంత్‌రెడ్డి

ఆలంపూర్, మహానాడు:
ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆలంపూర్ జన జాతర సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. ఈ గడ్డ పౌరుషానికి, పోరాటానికి పెట్టింది పేరు. తల తెగిపడ్డా సరే ఈ నడిగడ్డ బిడ్డలు ఇచ్చిన మాట తప్పరు.

కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటయ్యాయి. కాంగ్రెస్‌ను ఓడిరచేందుకు కుట్ర రాజకీయాలు చేస్తున్నాయి. ఈ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ గడ్డపై కాంగ్రెస్ మూడు రంగుల జెండా ఎగరే యడానికి మీరు సిద్ధంగా ఉన్నారని నాకు తెలుసు. కాంగ్రెస్ ఏమీ చేయలేదని కేటీఆర్ అంటుండు... కేటీఆర్ నువ్వు చీర కట్టుకుని ఆర్టీసీ బస్సు ఎక్కు.. నిన్ను టిక్కెట్ అడిగితే కాంగ్రెస్ ఏమీ చేయనట్టు.. మిగతా.. 2లో



# డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డిపై వేటు

- నేటిలోగా కొత్త డీజీపీని నియమించాలని ఆదేశం
- ఈసీపై ఫలించిన కూటమి ఒత్తిళ్లు



విజయవాడ, మహానాడు:
ఊహించిందే జరిగింది. ఆలస్యమైనప్పటికీ ఏపీ డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డిపై ఎన్నికల సంఘం ఎట్టకేలకూ వేటు వేసింది. ఎన్నికల విధుల నుంచి తప్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన వైనం అధికార వైసీపీకి షాక్ నిచ్చింది. డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డిపై బదిలీ వేటు మిగతా.. 2లో

# ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగి ఓటుహక్కును తిరస్కరించరాదు

- స్పాట్‌లోనే ఫారం 12ను స్వీకరించి ఓటుహక్కును కల్పించండి
- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్‌కుమార్ మీనా ఆదేశం



అమరావతి, మహానాడు:
ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగి ఓటుహక్కును ఎట్టి పరిస్థితుల్లోనూ తిరస్కరించవద్దని, స్పాట్‌లోనే ఫారం 12ను స్వీకరించి అర్హులైన ఉద్యోగులందరికీ ఓటుహక్కును కల్పించాలని రాష్ట్ర మిగతా.. 2లో



# భూ మాఫియాను అంతం చేస్తాం

- చంద్రబాబు నిజాయతీపరుడు
- ఏపీకి చంద్రబాబు అవసరం ఉంది
- అభివృద్ధి కావాలంటే బాబు సీఎం కావాల్సిందే
- బీజేపీ ఉన్నంతవరకూ తెలుగును చావనివ్వం
- తిరుమల వెంకన్న పవిత్రతను కాపాడతాం
- మళ్లీ అమరావతిని రాజధానిని చేస్తాం
- రెండేళ్లలో పోలవరం పూర్తి చేస్తాం
- ధర్మవరం బహిరంగసభలో కేంద్రహోంమంత్రి అమిత్‌షా
- కూటమి సభకు పోటెత్తిన జనం
- సత్యకుమార్ విజయం ఖాయమన్న సంకేతాలు

5 లో



# పదేళ్లు చేతిలో చిప్ప పెట్టారు?

**రాష్ట్రాన్ని మాఫియాగా మార్చారు**
**పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిలారెడ్డి**

కోవూరు, మహానాడు:
నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా భారీ బహిరంగ సబలో పీసీసీ చీఫ్ వై.ఎస్. షర్మిలారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్ పాలన దొంగల రాజ్యం..దోపిడీల మిగతా.. 2లో


## బీజేపీది భీకర సమరమా? బంతిపూల యుద్ధమా?

5 లో

## సజ్జలపై సీఐడీ కేసు

- ఈసీ ఆదేశం

3 లో



## పోస్టల్ బ్యాలెట్‌పై అంత గోప్యత ఎందుకు సారూ?

3 లో



## కూటమి ప్రభుత్వం పెద్దన్నలా పని చేస్తుంది



6 లో

జనం గుండె చప్పుడు

# మహానాడు

2

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 06, మే 2024



## చీర కట్టుకుని బస్సెక్కి చూడు కేటీఆర్...

(మొదటిపేజీ తరువాయి..)

అడగకపోతే కాంగ్రెస్ చేసినట్టు అని కౌంటర్ ఇచ్చారు. ఈ నెల 9లోగా రైతు భరోసా పూర్తి స్థాయిలో చెల్లిస్తాం. పంద్రాగస్టులోగా రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేసి తీరుతాం. సెమీఫైనల్స్‌లో కేసీఆర్‌ను ఓడిరచాం. ఫైనల్స్‌లో మోదీని ఓడిరచాలి. తెలంగాణకు బీజేపీ ఇచ్చింది.. మోదీ తెచ్చింది ఏమీ లేదు..గాడిద గుడ్డు తప్ప. మల్లు రవిని లక్ష మెజారిటీతో గెలిపించాలని కోరారు.

### ఆదిలాబాద్‌ను దత్తత తీసుకుంటా: రేవంత్

నిర్మల్: బలహీనవర్గాల గుండె చప్పుడు విన్న నేత రాహుల్ గాంధీ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నిర్మల్ జన జాతర సభలో ఆయన మాట్లాడారు. ఆదిలాబాద్ ఎంపీ టికెట్ ఒక్కసారి కూడా మహిళకు దక్కలేదు. తొలిసారిగా ఆత్రం సుగుణకు దక్కింది. ఆదిలాబాద్ అంటే నాకు ప్రత్యేకమైన అభిమానం. దత్తత తీసుకుని అభివృద్ధి చేసే బాధ్యత నాది. ఆదిలాబాద్‌లో మూతపడిన సీసీఐ పరిశ్రమ తెరిపించే బాధ్యత తీసుకుంటాం. ఈనెల 9వ తేదీలోపు రైతుభరోసా నిధులు ఖాతాల్లో జమచేస్తాం. పంద్రాగస్టు లోపు ఒకే విడతలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తాం. కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీల్లో ఇప్పటికే 5 అమలు చేశాం. తెలంగాణకు భాజపా గాడిద గుడ్డు మాత్రమే ఇచ్చిందని విమర్శించారు.

## డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డిపై వేటు

(మొదటిపేజీ తరువాయి..)

పడింది. ఎన్నికల వేళ విధులు సవ్యంగా నిర్వర్తించడం లేదంటూ ఆయన ఈసీ బదిలీ వేటు వేసింది.

విధుల నుంచి తక్షణమే రిలీవ్ అవ్వాలని ఆదేశించింది. ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎలాంటి ఎన్నికల విధులు ఆయనకు అప్పగించొద్దని ఈసీ స్పష్టం చేసింది. వెంటనే ఆయన కిందిస్థాయి అధికారికి బాధ్యతలు అప్పగించి రిలీవ్ కావాలని ఆదేశించింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది.

సోమవారం ఉదయం 11 గంటల లోపు కొత్త డీజీపీని నియమించాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇందుకోసం ముగ్గురు డీజీ ర్యాంకు పేర్లను పంపించాలని ప్రభుత్వానికి సూచించింది.

## ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగి ఓటుహక్కును తిరస్కరించరాదు

(మొదటిపేజీ తరువాయి..)

ప్రధాని ఎన్నికల ప్రధానాధికారి ముకేష్‌కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులు, ఆర్వోలకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల విధుల్లో ఉన్న కొందరు ఓటర్లు ఫారం–12ను సకాలంలో సమర్పించలేకపోవడం వల్ల తమ ఓటును వినియోగించుకోలేక పోతున్నారనే విషయం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఏ ఉద్యోగి ఓటుహక్కును తిరస్కరించ రాదని తెలిపారు. అనివార్య పరిస్థితుల కారణంగా ఎన్నికల విధుల్లో ఉన్న ఓటరు మే 1వ తేదీ లోపు ఫారమ్–12ను సమర్పించలేకపోతే ఏ ఆర్వో పరిధిలో ఆ ఉద్యోగి ఓటరుగా నమోదు అయ్యారో వారికి సమర్పించేందుకు, ఆ ఫెసిలిటేషన్ కేంద్రంలో ఓటుహక్కును వినియోగించుకునేందుకు అనుమతించా లని ఆదేశించారు. ఈ నెల 7, 8 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆ ఫెసిలిటేషన్ కేంద్రాలు పనిచేస్తాయని వివరించారు. ఉద్యోగులకు మంజూరు చేసిన స్పెషల్ క్యాజువల్ లీవ్ ను సద్వినియోగం చేసుకుంటూ పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటీ సెంటర్లో ఓటుహక్కు అవకాశాన్ని వినియోగించు కోవచ్చన్నారు.

దీనికి ఆర్వోలు అందరూ సహకరించాలని కోరారు. ఓటర్ల వివరాలు, అపాయింట్‌మెంట్ ఆర్డర్ యొక్క నిర్ణీత ధృవీకరణ తర్వాత, పోస్టల్ బ్యాలెట్ ఇప్పటికే జారీ చేయబడలేదని నిర్ధారించుకున్న తర్వాత ఓటుహక్కును వినియోగించుకోవడానికి అనుమతించాలని సూచించారు. మార్గదర్శకాల అమలులో ఏమైనా తేడా వస్తే అందుకు సంబంధిత ఆర్వోలు బాధ్యత వహించాల్సి ఉంటుందని, తక్షణమే క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## కొంపలో కుంపటి!

(మొదటిపేజీ తరువాయి..)

చిన్నమ్మ సౌభాగ్యమ్మ కూడా జగనన్న పార్టీకి ఓటేయద్దని కోరింది. “చిన్నాన్న హంతకుడు అవినాష్‌రెడ్డికి ఎలా టికెట్ ఇచ్చావు? అసలు నీవు అన్నవేనా? నీకు మైండ్ పనిచేస్తుందా? లేదా? తండ్రిని చంపారన్న రిలయన్స్ కంపెనీ పరిమళ్ నత్వానీకి రాజ్యసభ ఎలా ఇచ్చావ్? నా ప్రశ్నకు సమాధానం చెప్పాల”ంటూ షర్మిల, ఇల్లుపీకి పందిరేస్తోంది. జగనన్నపై రోజూ ప్రశ్నాస్త్రాలు సంధిస్తున్నారు. అటు జగన్ కూడా షర్మిల తన తండ్రికి వారసురాలు కా, ఖరాఖండీగా నిండు సభలోనే సెలవిచ్చారు. ఆవిధంగా పులివెందుల పంచాయితీ విజయ వంతంగా నడుస్తోంది.

ఇక కాపుజాతిపితగా తనను తాను ఊహించుకునే మాజీ మంత్రి మద్రగడ పద్మనాభం ఇమేజ్ కొండంత. ఆయన పిలిస్తే వేలమంది వచ్చేస్తారు. ఒక్కముక్కలో చెప్పాలంటే ఒకప్పుడు ముద్రగడ మాట కాపులకు శాసనం. ఇప్పుడాయన పిఠా పురంలో జనసేన దళపతి పవన్‌ను ఓడించేందుకు, కంకణాలు–కడియాలు కట్టుకుని తిరుగుతున్నారు. పవన్‌ను ఓడించకపోతే, తాను పేరు మార్చుకుంటానని ‘పద్మయ్య శపథం’ చేశారు. అంతలావు ముద్రగడకూ కొంపలో కుంపటి తప్పకపోవడమే ఆశ్చర్యం. ‘ మా నాన్న మాటలు నమ్మకండి. ఆయనను జగన్ మోసం చేస్తున్నారు. మా నాన్న పవన్‌ను అకారణంగా తిడుతున్నారు. నా ఓటు పవన్‌కే” అని కుండబద్దలు కొట్టి, నాన్నారి పరువును రోడ్డెక్కించారు. దానితో ముద్రగడకు సొంతింట్లోనే ఠికానా లేదని కాపులకు తెలిసిపోయింది.

అనకాపల్లి వైసీపీ ఎంపీ అభ్యర్థి, డిప్యూటీ సీఎం బూడి ముత్యాలరాజు ఇంటి కథ ఇంకో విచిత్రం. ఇంతకూ కథేమి టంటే.. ముత్యాల నాయుడుకు ఇద్దరు భార్యలట. అందులో మొదటి భార్య కొడుకు బూడి రవికుమార్. కొద్దిరోజుల క్రితం “మా నాన్న ముత్యాలనాయుడుకు ఓటేయకండి. సొంత కుటుంబానికే న్యాయం చేయని వాడు ప్రజలకేం చేస్తారు”? అని కోడై కూస్తున్నారు.

మొదటి భార్య తమ్ముడు అంటే బామ్మర్ది గంగాధర్ బీజేపీ నాయకుడు. తాజాగా బీజేపీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ ను అరెస్టు చేసిన సందర్భంలో ఎంటరయిన బూడి ముత్యాల నాయుడు, ఆ ఆవేశంలో తన బామ్మర్ది గంగాధర్‌ను చెప్పుతో కొట్టిన వైనం కలకలం రేపింది. ‘ మా నాన్నకు ఓటేయకండి. ఆయనను ఓడించండి” అంటూ బూడి రవికుమార్ సోషల్‌మీడియా వేదికగా చేస్తున్న రచ్చ, ముత్యాలనాయుడు కొంప కొల్లేరు చేస్తో ంది.

లేటయినా లేటస్టుగా మంత్రి అంబటి ఇంట్లోనూ ఇలాంటి రాం‘బాంబే’ పేలింది. ప్రత్యర్థులపై మాటల తూటాలు పేల్చే అంబటి రాంబాబుపై.. సొంత అల్లుడు డాక్టర్ గౌతమ్ తాజాగా విడుదల చేసిన వీడియో, సత్తెనపల్లిని షేక్ చేస్తోంది. ‘సత్తెనపల్లిలో పోటీ చేస్తున్న వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, మినిస్టర్ అంబటి రాంబాబు మా మామ. అది చెప్పడానికి సిగ్గుపడు తున్నా. అది నా దురదృష్టం. అంబటి రాంబాబు నీచుడు, నికృష్టుడు. దరిద్రుడు. శవాలపై పేలాలుఏరుకునే వాడు. ఇలాంటి వాడిని నా జీవితంలో చూడలేదు. ఎలాంటి విలువలు లేని వ్యక్తిని మళ్లీ అందలమెక్కించకండి. నేను రోజూ దేవుడిని ప్రార్థించే సమయంలో రాంబాబు లాంటి నీచుడిని జీవిత ంలో పరిచయం చేయవద్దని కోరుకుంటా. కనీస మానవత్వ విలువ లేని రాంబాబుకు ఓటేయకండి” అంటూ సొంత అల్లుడు విడుదల చేసిన వీడియో, ఇప్పుడు సత్తెనపల్లి ప్రజల ఇంట్లో చర్చనీయాంశ మయింది.

నిస్సిగ్గుగా, ఎంత లేకి పనయినా చేసి సమాజంలో పెద్ద గొంతేసుకుని బతికే రాంబాబును ఎంచుకోకుండా, బాధ్యతతో సరైన నాయకుడిని ఎన్నుకోండి అన్న పిలుపు సత్తెనపల్లిలో వైసీపీ ఓటు బ్యాంకును కొల్లగొట్టేలా మారాయి. ఆటోమేటిక్‌గా అటు వైసీపీకి సైతం, అంబటి అల్లుడి యవ్వారం తలపోటుగా మారింది. ఈ వీడియో చూస్తే ఒక్క మహిళ కూడా, వైసీపీకి ఓటు వేయరన్న ఆందోళనే దానికి కారణంగా కనిపిస్తోంది.



| స్కీం | వైసీపీ ఇచ్చే ఏడాది లబ్ధి | టిడిపి ఇచ్చే ఏడాది లబ్ధి |
|---|---|---|
| రైతులకు | రైతు భరోసా - రూ.16,500/ - | అన్నదాత - రూ.20,000/- |
| కౌలు రైతులకు | రైతు భరోసా - రూ.16,500/ - | అన్నదాత - రూ.20,000/- |
| వృద్ధాప్య పెన్షన్లు | రూ.3500/- (2029లో) | రూ. 4000/- (2024 జూన్ నుంచే) |
| దివ్యంగుల పెన్షన్లు | రూ.3500/- (2029లో) | రూ. 6000/- (2024 జూన్ నుంచే) |
| పిల్లలు బడికి వెళ్తే (ఇద్దరు పిల్లలు) | అమ్మఒడి - రూ.17,000/- | తల్లికి వందనం - రూ.30,000/- |
| మహిళలకు | చేయూత - రూ.16,500 /- (45-60 ఏళ్ళ మధ్య) | మహాశక్తి - రూ.18,000/- (18-60 ఏళ్ళ మధ్య) |
| ఆర్టీసీ ప్రయాణం | లేవు | మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం |
| గ్యాస్ సిలిండర్లు | లేవు | దీపం - 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం |
| ఇళ్లు | ఒక్క ఇల్లు కట్టలేదు | 40 లక్షల ఇళ్ళ నిర్మాణం |
| పెళ్లి కానుకలు | రూ.50,000 /- | రూ. 1,00,000/- |
| వాలంటీర్ల జీతాలు | రూ.5,000 /- | రూ. 10,000/- |
| అన్న క్యాంటీన్లు | లేవు | రూ.15 కే మూడు పూటలా భోజనం |
| డీఎస్సీ | లేవు | మొదటి సంతకం డీఎస్సీ పైనే |





పవన్ కళ్యాణ్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన ముద్రగడ పద్మనాభం కుమార్తె,అల్లుడు



## సాయిధరమ్‌తేజ్‌పై దాడి

### తృటిలో తప్పిన ప్రమాదం

పిఠాపురం : జనసేన అధినేత పవన్‌కు ప్రచారం చేస్తున్న ఆయన మేనల్లుడు, సినీ నటుడు సాయి ధరమ్ తేజ్‌పై దుండగులు దాడికి ప్రయత్నించారు. జనసేనాధినేత పవన్ కళ్యాణ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం చేస్తున్న సమయంలో.. మెగా కుటుంబానికి చెందిన సినీ నటుడు సాయి ధరమ్ తేజ్‌పై కొందరు దుండగులు దాడికి ప్రయత్నించారు.

జనసేనాధినేత పవన్ కళ్యాణ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం చేస్తున్న సమయంలో, ఆకతాయిలు ఆయనపై డ్రింక్ బాటిల్స్ విసిరారు. కాకానాడలోని పిఠాపురం నియోజకవర్గం తాటిపర్తిలో ఈ ఘటన చోటు చేసుకుంది. అయితే, ఈ దాడిలో సాయి ధరమ్ తేజ్‌కి తృటిలో భారీ ప్రమాదం తప్పింది.

## దురాశే నిండా ముంచేది!

మానవునికి ఎంత భూమి అవసరం అనే సందేహం ఒక మహారాజుకు కలిగింది !

ఇక ఆయన వెంటనే దగ్గరలో ఉన్న జగనయ్య అనే అతన్ని పిలిచి “ నీవు సుఖంగా జీవితం గడపటానికి ఎంత భూమి అవసరమోతెలుసుకోగోరు తున్నాను. రేపు ఉదయం బయలు దేరి సాయంకాలం లోగా ఎంత భూమి కావలయునో అంత భూమిని చుట్టి రావాలి... దాన్ని నీకు ఇచ్చేస్తాను “ అని అన్నాడు



ఇక జగనయ్యలో ఆశ ఎడా పెడా చెలరేగి పోయింది. అతడు తనకూ, తన వంశీయులకు సరిపడే విశాల ప్రదేశాన్ని ఆక్రమించు కోవాలని వాంఛించాడు. మరునాటి ఉదయం 13వ తేదీన పరుగెత్తటం ప్రారంభించాడు. చాలా పెద్ద వర్తులం చేస్తున్నాడు. పరిగెత్తుతూనే ప్రణాళిక మీద ప్రణాళిక రచిస్తున్నాడు. మొత్తం భూమి తన టైటిల్ మీదే వుండాలనే తహ తహ తో , మైళ్ళ కొద్దీ పరుగెత్తి తుదకు గమ్య స్థానం చేరకుండానే సాయంత్రానికల్లా తనువు చాలించాడు.

అతని శరీరాన్ని గుంట తీయించి రాజు పూడ్చించాడు. అపుడు రాజు అనుకొన్నాడు.. ఆరడుగులు భూమి మనిషికి చాలని !

టాల్ స్తాయ్ వ్రాసిన ఈ కథ లో పోలిన వ్యక్తులు నేడు శక్తులు గా మారి ప్రజా కంఠకులయ్యారు ....

ఇటువంటి దురాశ. దుర్నీతి పరులతో . జాగ్రత్తండీ . జాగ్రత్త !!

- జి వి రామ్ ప్రసాద్

విజయవాడ

## పదేళ్లు చేతిలో చిప్ప పెట్టారు?

(మొదటిపేజీ తరువాయి..)

రాజ్యంగా మారింది.. రాష్ట్రం అంతా మాఫియా మయమైందన్నారు. బాబు, జగన్ 10 ఏళ్లలో రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారు. నెత్తిన టోపీ పెట్టారు...చేతిలో చిప్ప పెట్టారు. పదేళ్లలో పట్టుమని 10 కొత్త పరిశ్రమలు వచ్చాయా? పదేళ్ల క్రితం రాష్ట్రం ఎలా ఉందో...ఇప్పుడు అలానే ఉంది. ప్రత్యేక హెూదా వచ్చి ఉంటే రాష్ట్ర అభివృద్ధి ఇంకోలా ఉండేది. బాబు, జగన్ బీజేపీకి తొత్తులే. అభివృద్ధి కాదు కదా ..చేతిలో చిప్ప పెట్టారు.. నెత్తిన టోపీ పెట్టారని ధ్వజమెత్తారు. 10 ఏళ్ల తర్వాత రాష్ట్రానికి కనీసం రాజధాని కూడా లేదు. పక్కన హైదరాబాద్ ఉంది..చెన్నై ఉంది..బెంగళూరు ఉంది. మన రాష్ట్రానికి చెప్పుకోవడానికి ఏముంది? అని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని బాబు, జగన్ దారుణంగా మోసం చేశారు. జగన్ వైఎస్ వారసుడు కాదు. అయితే వైఎస్ఆర్ ఆశయాలు ఎందుకు అమలు చేయలేదు? అని ప్రశ్నించారు. నెల్లూరు ఎంపీగా కొప్పుల రాజును గెలిపించండి. కొప్పుల రాజు ఇక్కడ కలెక్టర్‌గా పని చేశాడు. మీ గురించి ఢిల్లీలో కొట్లాడుతాడు. కోవూరు ఎమ్మెల్యేగా కిరణ్‌కుమార్‌రెడ్డికి గెలిపించాలని కోరారు.

### ధరలు–చార్జీల పెరుగుదలపై జగన్‌కు బహిరంగ లేఖ

**కడప:** ధరలు–చార్జీల పెరుగుదలపై పీసీసీ చీఫ్ వై.ఎస్. షర్మిలారెడ్డి ఆదివారం సీఎం జగన్‌కు నవ సందేహాలు పేరిట బహిరంగ లేఖ రాశారు. ధరలు పెరుగుదలతో ప్రజలపై పడిన ఆర్థిక భారాన్ని తగ్గించే ఉపశమన చర్య ఐదేళ్లలో ఒక్కటి తీసుకోలేదు ఎందుకు? రైతులకు గిట్టుబాటు ధరతో సంబంధం లేకుండా 3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి అని చెప్పి ఎందుకు అమలు చేయలేదు? విద్యుత్ చార్జీలు పెంచమని వాగ్దానం చేసి ప్రజల మీద 1300 కోట్ల భారాన్ని ఎందుకు మోపారు? పెట్రోల్,డీజిల్ మీద 500 కోట్లు, ఆర్టీసీ చార్జీల ద్వారా 700 కోట్లు, మద్యంపై 1800 కోట్ల మేర ధరలు పెంచి ప్రజలపై ఎందుకు మోపారు? పెట్రోల్,డీజిల్ ధరలు పెరిగినప్పుడు రాష్ట్ర ప్రభుత్వ పన్నుల కింద తగ్గించే అవకాశం ఉన్నా..ఆ దిశగా ఎందుకు ప్రయత్నా లు చేయలేదు? యూనివర్సిటీలలో ప్రమాణాలు పెంచకుండా విద్యార్థుల ఫీజులను రూ.2850లు ఎందుకు పెంచారు? ఇసుక ధరలను 5 రెట్లు పెంచి నిర్మాణ రంగాన్ని దెబ్బతీశారు.40 లక్షల మంది కార్మికుల జీవనోపాధిపై ఎందుకు దెబ్బకొట్టారు? ఈ ఏడాదిలోనే 10 వేల కోట్ల పన్నులు పెంచారు..అదే స్థాయిలో 47 వేల కోట్ల అప్పులు తెచ్చారు. అయినా అభివృద్ధి శూన్యం.దీనికి నైతిక బాధ్యత ఎవరిది? వైఎస్ హయాం లో రేషన్ దుకాణాల ద్వారా 11 నిత్యావసర వస్తువులు ఇచ్చే వారు. ఇప్పుడు బియ్యం తప్ప పప్పు, చింతపండు, చక్కెర, కందిపప్పు వంటివి ఎందుకు ఇవ్వడం లేదు? వీటికి సమాధానం చెప్పాలని కోరారు.

## సజ్జలపై సీఐడీ కేసు : ఈసీ ఆదేశం

**– వైసీపీ సోషల్‌మీడియాకీ ఈసీ షాక్**

**విజయవాడ,మహానాడు:**
ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తనయుడు సజ్జల భార్గవ రెడ్డిపై.. సీఐడీ విచారణకు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. సోషల్ మీడియాలో చంద్రబాబు నాయుడిపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందంటూ ఎన్నికల సంఘానికి తెలుగుదేశం పార్టీ నేతలు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు పరిశీలించిన ఎన్నికల సంఘం, సజ్జల భార్గవ రెడ్డిపై సీఐడీ విచారణ జరిపించాలని ఆదేశించింది.

ఎన్నికల కోడ్ పేరు చెప్పి ఏపీలో ఇంటింటికీ పించన్ల పంపిణీ నిలిపివేశారు. ఈ పింఛన్ల పంపిణీ ఆగిపోవడానికి చంద్రబాబు నాయుడే కారణం అని ఐవీఆర్‌ఎస్ కాల్స్ ద్వారా, వైసీపీ అసత్య ప్రచారం చేస్తోంది. వైసీపీ సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ సజ్జల భార్గవ రెడ్డి ఆధ్వర్యంలోనే ఐవీఆర్‌ఎస్ కాల్స్ ద్వారా ఓటర్లను, పింఛన్ లబ్దిదారులను తప్పుదోవ పట్టించేలా ప్రచారం చేస్తున్న విషయాన్ని గ్రహించిన తెలుగుదేశం పార్టీ నేతలు, ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు.






# స్థిరాస్తులే లేని జగన్ కుటుంబానికి లక్షల కోట్ల ఆస్తులా?

- **తన తండ్రి ఒక్క స్థిరాస్తి కూడా ఇవ్వలేదంట..అఫిడవిట్‌లో చెప్పాడు**
- **ఆయనపై 32 క్రిమినల్ కేసులు... అన్నీ మనీలాండరింగ్ కేసులే**
- **కంపెనీలు అన్నీ ప్రైవేటువే... ఒక్కటి కూడా లిమిటెడ్ కంపెనీ లేదు**
- **లిమిటెడ్ కంపెనీల్కైతే గుట్టు బయటపడుతుందన్న భయం**
- **వైఎస్ సీఎం అయ్యాక లక్షల కోట్లు కొట్టేసిన జగన్**
- **ఆయన ఆస్తుల విలువ రూ.8,23,600 కోట్లు**
- **ఎప్పటి విలువనో చూపి అసలు విలువను దాచి మోసం**
- **ఎన్నికల కమిషన్ మరో అఫిడవిట్ తీసుకోవాలి**
- **టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి**

**మంగళగిరి, మహానాడు**
మంగళగిరి టీడీపీ ప్రధాన కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడారు. స్థిరాస్తులే లేని జగన్ కుటుంబానికి లక్షలాది కోట్ల ఆస్తులా వచ్చాయి? జగన్‌రెడ్డి తన తండ్రి నుంచి ఒక్క స్థిరాస్తి రాలేదని తన అఫిడవిట్‌లో పేర్కొన్నాడు. మరి స్థిరాస్తులు లేకుండా జగన్ రెడ్డి ఇంత తక్కువ కాలంలో అన్ని లక్షల కోట్లను ఎలా సంపాదించారో చెప్పాలని ప్రశ్నించారు. ప్రజలు కట్టబెట్టిన అధికారాన్ని లక్షల కోట్లు కూడబెట్టుకోవడానికి ఉపయోగించిన జగన్ రెడ్డి ఆస్తులు లెక్కపెట్టాలంటే ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ఆడిటర్లు సరిపోరు. జగన్ అక్రమ ఆస్తుల సామ్రాజ్యానికి పెట్టని కోటగా ఉన్న సాక్షి దినపత్రిక, టీవీ, ఉన్న ఇళ్లు, తిరుగుతున్న కారు గురించి కూడా అఫిడవిట్‌లో చెప్పుకోలేని దుస్థితిలో ఉన్నారు. జగతి పబ్లికేషన్స్‌లో నేరుగా జగన్‌కు 0.7 శాతం వాటా, భారతి రెడ్డికి 80 శాతంకు పైగా వివిధ కంపెనీల ద్వారా వాటాలున్నా ఎన్నికల అఫిడవిట్‌లో మాత్రం పొందుపరచలేదు. కేల్విన్ టెక్నాలజీస్‌లో వైఎస్ భారతీరెడ్డి, జగన్ బావమరిది ఇ.సి.దినేష్ రెడ్డి, జగన్ కుమార్తెలు వంద శాతం వాటాలు కలిగి ఉన్నారు. ఆ కంపెనీల నుంచి సండూర్ పవర్, కార్మెలేషియా, జగతి పబ్లికేషన్స్ అన్నింటిలోకి నిధులు దారి మళ్లించారు. 2004లో నికర ఆస్తులు 1.74 కోట్లుగా చూపించిన జగన్ రెడ్డి 2024 ఎన్నికల అఫిడవిట్‌లో ఆస్తి మొత్తం రూ.757 కోట్లు మాత్రమే చెప్పారు. ఆస్తుల మార్కెట్ విలువ, బినామీ పేర్లతో విలువ కలిపితే అది రూ.8 లక్షల కోట్లు దాటుతుంది. లిక్కర్ కమిషన్ రూ.1,05,000 కోట్లు, 22(ఎ), అసైన్డ్ భూముల కుంభకోణం రూ.లక్ష కోట్లు, ఇండోసోల్(జగన్ బినామీ) కుంభకోణం రూ.75 వేల కోట్లు, జిఐఎస్ విద్యుత్ ఒప్పందాల కుంభకోణం రూ.50 వేల కోట్లు, డీఆర్ బాండ్ల కుంభకోణం రూ..50 వేల కోట్లు, విశాఖ భూముల కుంభకోణం రూ.40 వేల కోట్లు, ఇసుక దోపిడీ రూ.60 వేల కోట్లు, ఎర్రచందనం కుంభకోణం రూ.25 వేల కోట్లు, గ్రావెల్ దోపిడీ రూ.22 వేల కోట్లు, సిలికా, బీచ్ శాండ్, క్వార్జ్ దోపిడీ రూ.17 వేల కోట్లు, గంజాయి, డ్రగ్స్ వాటా రూ.37 వేల కోట్లు, ప్రభుత్వ కొనుగోళ్లలో కమీషన్లు రూ.16 వేల కోట్లు, కూకట్‌పల్లిలో 11 ఎకరాలు, లేపాక్షి భూములు రూ.15 వేల కోట్లు, స్మార్ట్ మీటర్లు, ట్రాన్స్ ఫార్మర్ల కొనుగోలు, తదితరాల్లో రూ.15 వేల కోట్లు, బాక్సైట్ మైనింగ్ కుంభకోణం రూ.15 వేల కోట్లు, కోవిడ్ మందులు, కిట్ల కొనుగోళ్లలో రూ.14 వేల కోట్లు, భారతి సిమెంట్ దోపిడీ రూ.12 వేల కోట్లు, రేషన్ బియ్యం కుంభకోణం రూ.7 వేల కోట్లు, ఇళ్ల స్థలాల కొనుగోలు కుంభకోణం రూ.7 వేల కోట్లు, బైజూస్, విద్యా కానుక, నాడు–నేడు రూ.4,500 కోట్లు, పోర్టుల్లో అవినీతి రూ.4,000 కోట్లు, సాగునీటి ప్రాజెక్టుల్లో కమిషన్లు రూ.2,500 కోట్లు, సాక్షికి ప్రకటనల రూపంలో దోపిడీ రూ.1,600 కోట్లు, అమూల్ కమిషన్ రూ.1,000 కోట్లు, జే ట్యాక్స్ రూ.40 వేల కోట్లు, సీబీఐ చార్జిషీట్లో నిర్ధారించినవి రూ.43 వేల కోట్లు, సీబీఐ నిర్ధారించాల్సిన ఆస్తుల విలువ రూ.60 వేల కోట్లు మొత్తం రూ.8,23,600 కోట్లు పైగా ఉంది. తన తండ్రి చేతుల మీదుగా ప్రారంభించిన సాక్షి పత్రిక టీవీ కూడా నాదే అని చెప్పుకోలేని దుస్థితిలో జగన్ రెడ్డి ఉన్నాడని ఎద్దేవా చేశారు.

### జగన్, భారతీరెడ్డిలకు గిఫ్ట్‌లపై అనుమానాలు... షర్మిలకు న్యాయం చేయాలి

రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యే వరకు జగన్ వద్ద స్థిరాస్తులు ఏమి లేవు. అధికారంలోకి రాగానే అడ్డగోలుగా దోపిడీకి పాల్పడినందుకు జగన్ రెడ్డిపై 32 క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఈ కేసులన్నీ హవాలా, మనీ లాండరింగ్‌కు సంబంధించినవే. భారతదేశంలో ఏ ముఖ్యమంత్రిపై కూడా ఇన్ని మనీ లాండరింగ్ కేసులు లేవు. రాజశేఖర్ రెడ్డి నుండి ఒక్క రూపాయి కూడా స్థిరాస్తిగా జగన్ రెడ్డికి రాలేదని అఫిడవిట్‌లో పేర్కొన్నాడు. తండ్రి ఆస్తులు వారసత్వంగా కొడుక్కు వస్తాయనేది వాస్తవం. పులివెందులలో బాక్రాపురంలో ఉన్న ఆస్తులను, హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 2లో ఉన్న ఇంటిని జగన్ రెడ్డికి రాజశేఖర్ రెడ్డికి గిఫ్ట్‌గా ఇచ్చారు. బాక్రాపురంలో భారతి రెడ్డికి గిఫ్ట్‌గా ఆస్తులను వైఎస్ ఇచ్చారు. అసలు జగన్ రెడ్డికి గిఫ్ట్‌గా ఆస్తులను ఇవ్వాల్సిన అవసరం రాజశేఖర్ రెడ్డికి ఏముంది. తన తదనంతరం ఆ ఆస్తులు వచ్చేది బిడ్డలకే కదా? మరి ఆ గిఫ్ట్‌లు షర్మిలకు ఎందుకు ఇవ్వలేదు. జగన్‌రెడ్డి, భారతిరెడ్డికి మాత్రమే ఎందుకు ఇచ్చారు? అని ప్రశ్నించారు. రాజశేఖర్ రెడ్డి జగన్‌కు షర్మిలకు సరి సమాన వాటా ఇచ్చే వ్యక్తి. కుటుంబ వ్యవహారంలో వన్‌సైడ్‌గా వెళ్లే వ్యక్తి కాదు. ఏ తండ్రైనా ఇల్లు ఒక్కరికే ఇవ్వరు. జగన్



రెడ్డికి ఇచ్చిన గిఫ్ట్‌ల మీద అనుమా నాలు ఉన్నాయి. ఇటీవల వైఎస్ సునీత మాట్లాడుతూ ఆస్తులకు సంబంధించి తనను సంతకాలు పెట్టమ న్నారని.. అందులో భారతి పేరు ఉందని ఆమె చెప్పుకొచ్చింది. ఈ గిఫ్ట్‌లు పెద్ద బోగస్. ఈ గిఫ్ట్ డీడ్‌లపై వెంటనే విచారణ చేపట్టాలి. వైఎస్ షర్మిలకు న్యాయం చేయాలి. వైఎస్ కుటుంబానికి ఆయన పుట్టకముందే వందల కోట్లు ఆస్తులున్నాయని అనడం ముమ్మాటికి అబద్దం. ఒక్క స్థిరాస్తి కూడా ఉన్నట్లు జగన్ రెడ్డి అఫిడవిట్‌లో చెప్పలేదు. ఒక్క ప్రాపర్టీ కూడా స్థిరాస్తిగా వచ్చిందని జగన్ రెడ్డి తెలపలేదు. డిక్లేర్ చేసింది షర్మిల మాత్రమే. వైఎస్ ముఖ్యమంత్రి అయ్యే వరకు ఆయన కుటుంబానికి ఆస్తులు ఏమి లేవని జగన్ రెడ్డే అఫిడవిట్‌లో స్పష్టం చేశాడని పేర్కొన్నారు.

ఒక్క స్థిరాస్తి లేకుంటే ఇప్పుడు ఇన్ని లక్షల కోట్లు జగన్ రెడ్డికి ఎక్కడ నుండి వచ్చాయి. రాజశేఖర్ రెడ్డి సీఎం అయ్యాక జగన్ జనాలను దోచుకుని సంపాదించారనేది వాస్తవం. జగన్ తాతల నుండే వందల కోట్ల ఆస్తులు ఉన్నాయని వైసీపీ నేతల కొడుతున్న డబ్బాలు, చెబుతున్న అబద్దాలను ఇకనైనా ఆపాలి. నువ్వు ఎప్పుడో 19 ఏళ్ల కింద పెట్టిన పెట్టుబడులను నేడు చూపిస్తే.. ఆంధ్రప్రదేశ్ ప్రజలు అమాయకులు అనుకుంటు న్నావా జగన్ రెడ్డి. మిగిలిన అభ్యర్థులు కూడా ఇలాగే చేశారా? ఎవరైనా ఈరోజు విలువ చూపిస్తారా ఆరోజు విలువ చూపిస్తారా? అసలు జగన్ రెడ్డి డిక్లర్ చేసిన కంపెనీల్లో ఒక్కటి కూడా లిమెటెడ్ కంపెనీ లేదు. అన్నిప్రైవేట్ కంపెనీలే. లిమిటెడ్ కంపెనీలు అయితే దాన్ని స్టాక్ ఎక్స్ఛేంజ్ లో చూపించాలి. అది చూపించడం జగన్ రెడ్డికి ఇష్టం లేదు. స్టాక్స్ లోకి వెళితే జగన్ బండారం బయటపడుతుందని.. జగన్ రెడ్డి ఎలా సంపాధిం చాడో తెలుస్తుంది కాబట్టి ఏ ఒక్క కంపెనీ కూడా లిమిటెడ్ కంపెనీ పెట్టలేదు. ఈ కంపెనీల వాస్తవ విలువ 3 లక్షల కోట్లకు పైనే ఉంటుంది.

### రూ.32 కోట్లు ఇస్తా...భారతి సిమెంట్స్ ఇచ్చేస్తావా భారతి అక్క

జగన్ అఫిడవిట్ ప్రకారం భారతి సిమెంట్స్ లో జగన్ రెడ్డి డిక్లేర్ చేసింది రూ.36 కోట్లు. అసలు ధర మాత్రం నేడు రూ.960 కోట్లుగా ఉంటుంది. మీ సాక్షి పేపర్‌ను ఎందుకు అఫిడవిట్‌లో నమోదు చేయలేదు. ఉన్నది చూపించడానికి సిగ్గు ఎందుకు. నీకు ఓట్లు వేసినందుకు జనం సిగ్గుపడాలి. ఏ కంపెనీని చూసినా పెట్టిన పెట్టుబడి ధరే రాసి వాస్తవ విలువ దాచాడు. జగన్ రెడ్డి పెట్టుబడుల విలువల అసలు ధర నేడు రూ. 1458 కోట్లు ఉంది. భారతి ఏమో రూ.32 కోట్లు ఉన్నట్లు చూపారు. వారి కంపెనీల్లో వాటాల అసలు ధర నేడు రూ.1,522 కోట్లు ఉంది. రూ.32 కోట్లు ఇస్తే భారతి సిమెంట్స్ నాకు ఇస్తారా భారతి అక్క అప్పో సొప్పో తెచ్చి కట్టేస్తా. హైదరాబాద్‌లోని లోటస్ పాండ్‌లో ఉన్న ఇళ్లు ఎక్కడికి పోయింది. అఫిడవిట్ లేకుండా ఎక్కడ దాచావు జగన్ రెడ్డి. లోటస్ పాండ్ ఇల్లు ధర దాదాపు 300 కోట్లు ఉంటుంది. బెంగుళూరులో 30 ఎకరాల్లో ఉన్న ప్యాలెస్‌ను అఫిడవిట్‌లో చూపించలేదు. వీటిని ఏ కంపెనీల్లో దాచావు? మంత్రి బిల్డర్స్ దగ్గర కొన్న మాల్‌ను అఫిడవిట్‌లో పెట్టకుండా ఎక్కడ దాచావు? అని ప్రశ్నించారు.

### జగన్ నుంచి మరో అఫిడవిట్ తీసుకోవాలి

జగన్ రెడ్డి, షర్మిలలను ఇద్దరు కళ్లు అని వైఎస్ విజయమ్మ అన్నారు. అలాగే రాజశేఖర్ రెడ్డి కూడా రెండు కళ్లుగా చూశారు. నేడు జగన్ రెడ్డి అఫిడవిట్ ప్రకారం షర్మిలకు తీవ్ర అన్యాయం జరిగింది. ఆస్తులు, వాస్తవ విలువల్లో తప్పులు ఉన్నాయని ఎలక్షన్ కమిషన్ జగన్ రెడ్డి నుంచి మరో అఫిడవిట్ తీసుకోవాల్సిన అవసరం ఉంది. అఫిషియల్‌గా ఉన్న ఆస్తుల విలువే వేల కోట్లలో ఉంది. అనఫిషియల్‌గా లక్షల కోట్లలో ఉన్నాయి. షిరిడి సాయి ఎలక్ట్రికల్, అరబిందో, అరబిందో సీ పోర్టలలో లక్షల కోట్లలో బ్లాక్ మనీ ఉంది. సౌత్ ఈస్ట్ లో రిచ్ ముఖ్యమంత్రి జగన్ రెడ్డే. అన్ని కేసులు ఉన్నా ముఖ్యమంత్రిగా అయిన ఏకైక వ్యక్తి ఈ జగన్ ఒక్కడే. నేడు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో పులివెందుల వ్యక్తికి చెందిన క్రిటికల్ రివర్ కంపెనీ చేతిలో ప్రజల ఆస్తులను పెట్టి కొట్టేయడానికి నేడు జగన్ యత్నిస్తున్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే వీటిని బయటకు తీస్తామని వెల్లడిరచారు.

# పోస్టల్ బ్యాలెట్‌పై అంత గోప్యత ఎందుకు సారూ?

- **అసలు రాష్ట్రంలో ఎంతమంది ఉద్యోగులను ఎలక్షన్ విధుల్లోకి తీసుకున్నారు?**
- **ఎంత మందికి ఫారం 12 ఇచ్చారు... ఎంతమంది సబ్మిట్ చేశారు?**
- **ఎందుకని పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను చీకట్లో పెడుతున్నారు?**
- **మొదటిరోజు రాష్ట్రంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పర్సంటేజ్ ఎంత?**
- **రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించడం మీ బాధ్యత కాదా?**
- **ఫార్మాట్ 1లు చెప్పకుంటే రేపు కౌంటింగ్ ఎలా ట్యాలీ అవుతుంది?**
- **ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులపై దాడుల్లో ఏం చర్యలు తీసుకున్నారు?**
- **వైసీపీ దుష్ప్రచారాలు ఎందుకు అరికట్టడం లేదు?**
- **నిజాలు చెబుతుంటే మాపై సీఐడీ దర్యాప్తు ఎంతవరకు సమంజసం?**
- **రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారిపై టీడీపీ నేత కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ప్రశ్నల వర్షం**

**మంగళగిరి, మహానాడు**
మంగళగిరి టీడీపీ ప్రధాన కార్యాలయంలో ఆదివారం టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి రామ్ మీడియా సమావేశంలో మాట్లాడారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో గోప్యతపై ఏపీ ఎన్నికల ప్రధాన అధికారి ముకేష్‌కుమార్ మీనాకు ప్రశ్నల వర్షం కురిపించారు. పోస్టల్ బ్యాలెట్‌పై అంత గోప్యత ఎందుకని ప్రశ్నించారు. అసలు పోస్టల్ బ్యాలెట్‌పై అన్ని పార్టీలకు అధికారికంగా సమాచారం ఇచ్చారా? రాష్ట్రంలో ఎంతమంది ఉద్యోగులను ఎలక్షన్ విధుల్లోకి తీసుకున్నారు? జిల్లాల వారీగా ఎంతమందిని విధుల్లోకి తీసు కున్నారో ఆ జాబితాను ఎందుకని బయటకు చెప్పడం లేదు? ఎంతమందికి ఫారం 12 ఇచ్చారు. ఎంత మంది ఫామ్ 12 సబ్మిట్ చేశారు? పోస్టల్ బ్యాలెట్ సెంటర్లలో అంతా గందరగోళం నెలకొంది. అక్కడ ఇక్కడ అని పోస్టల్ బ్యాలెట్ సెంటర్ల చుట్టూ ఎండలో ఉద్యోగులను తిప్పుతూ ఇబ్బంది పెడుతున్నారు. ఎందుకని పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను దాచి పెడుతున్నారు? మీ వైఫల్యాలను కప్పి పుచ్చుకోవడానికి ఓటింగ్ పర్సెంటేజ్ దాచిపెడుతున్నారా? అసలు ఎన్ని ఫార్మాట్ 1లు మీ దగ్గరకు వచ్చాయి. మొదటిరోజు రాష్ట్రంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్



పర్సంటేజ్ ఎంత? రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా నిర్వహించడం మీ బాధ్యత కాదా? ఫార్మాట్ 1లు చెప్పకుంటే రేపు కౌంటింగ్ ఎలా ట్యాలీ అవుతుంది. ఏం చూసి ట్యాలీ చేసుకోవాలి? పోస్టల్ బ్యాలెట్ సమాచారం కోసం ఎన్నిసార్లు ఎన్నికల కమిషన్ చుట్టూ మా పార్టీ నేతలు తిరగాలి. తక్షణమే పోస్టల్ ఓటింగ్‌పై పూర్తి సమాచారాన్ని పబ్లిక్ డొమైన్‌లో పెట్టండి సార్ అని విజ్ఞప్తి చేశారు.

### ఫారం 12 సీక్రెట్ డాక్యుమెంటా?

వారంలో ఎన్నికలు ఉన్నాయి. విస్తృతంగా ప్రచారాలు జరుగు తున్నాయి. మరోవైపు ఫారం 12 సమర్పించి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌లలో ఉద్యోగస్తులు వినియోగించుకునేందుకు ఏర్పాటు చేశారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను చీకట్లో ఎందుకు పెడుతున్నారు? పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌పై ఎందుకు అంత గోప్యం పాటిస్తున్నారో సీఈఓ సమా ధానం చెప్పాలి. పోస్టల్ బ్యాలెట్‌ను ఎందుకు దాచిపెడుతున్నారు అదేమైనా సీక్రెట్ డాక్యుమెంటా?

### పోస్టల్ బ్యాలెట్ ఓట్లకు విలువ లేదా?

ఎన్నికల కమిషన్ ఇచ్చిన సర్క్యులర్ ఏంటి.. రాష్ట్రంలో అమలవుతున్నది ఏంటి? ప్రతి నియోజకవర్గంలోని ఆర్వో పరిధిలోని ఫెసిలిటేషన్ సెంటర్లలో ఎన్ని పోస్టల్ ఓట్లు నమోదు అయ్యాయి అనేది ఫార్మాట్ 1లో నింపాలి కదా. అసలు ఎన్ని ఫార్మాట్ 1లు మీ దగ్గరకు వచ్చాయి. అసలు పోస్టల్ ఓట్లను మీరు పట్టించు కుంటున్నారా? ఉద్యోగస్తుల ఓట్లు, పోస్టల్ బ్యాలెట్ ఓట్లకు మీ దృష్టిలో విలువ లేదా? పోస్టల్ ఓట్లను మీరు కౌంటింగ్ చేయరా? ఎందుకని దృష్టి పెట్టడం లేదని ప్రశ్నించారు. ఎంతమంది ఓటర్లు ఉన్నారో చెప్పరు, డ్యూటీలోకి ఎంతమందిని తీసుకున్నారో చెప్పరు. ఫారం 12 ఎన్ని వచ్చాయో చెప్పరు. జిల్లాల వారీగా ఆ సమాచారం రాజకీయ పార్టీలకు ఇవ్వరు. మీ చుట్టూ మా పార్టీ నాయకులు ఎన్నిసార్లు తిరగాలి సార్. మిమ్మల్ని బ్రతిమిలాడుకోవాలా? పోస్టల్ బ్యాలెట్ సమాచారాన్ని ఎందుకు తొక్కి పెడుతున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సాయంత్రం ఆరు గంటలకు క్లోజ్ అయినా ఓటింగ్ శాతాన్ని ఎందుకని చెప్పలేదు అని నిలదీశారు.

### పబ్లిక్ డొమైన్‌లో పెట్టాలి

అసలు ఏపీలో ఎంతమందికి పోస్టల్ బ్యాలెట్ వినియోగించు కునే అవకాశం కల్పించారు? ఎందుకని దాన్ని దాస్తున్నారు. ఎంతమంది ఓటర్లు ఉన్నారో కూడా తెలియకూడదా? వెంటనే సీఈఓ మీనా ఈ సమాచారాన్ని బయట పెట్టాలి. ఉద్యోగులను మండుటెండలో కాళ్లు అరిగెలా తిప్పుతున్నారు. ఫారం 12 ఇచ్చిన ప్రదేశంతో సంబంధం లేకుండా ఆ ఉద్యోగస్తులకు ఓటు ఎక్కడ్కైతే ఉందో అక్కడే ఓటు వినియోగించుకునే అవకాశం కల్పించాలి. తక్షణమే పోస్టల్ ఓటింగ్‌పై పూర్తి సమాచారాన్ని పబ్లిక్ డొమైన్‌లో పెట్టాలి. ప్రతిరోజూ మీడియా కు ఆ సమాచారాన్ని విడుదల చేయాలని కోరారు.

### సీఐడీ ఎంక్వైరీ ఎలా ఎదుర్కోవాలో తెలుసు

రాష్ట్రంలో ప్రతిపక్ష అభ్యర్థులపై చాలా దాడులు జరుగు తున్నాయి. మీరు ఎంతమందిపై చర్యలు తీసుకు న్నారు? ఎన్ని కేసులు పెట్టించారు? ఇవాళ రాష్ట్రంలో జగన్ రెడ్డి ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్‌తో ప్రజలు చాలా నష్టపోతున్నారు. ఆ నిజాలు తెలియజేయడం తప్పని వైసీపీ నుంచి ఫిర్యాదు రాగానే మీరు సీఐడీ ఎంక్వైరీ వేశారు. చట్టపరంగా దాన్ని ఎలా ఎదుర్కోవాలో మాకు తెలుసు. దానికి మేము భయపడం.

### పెన్షన్లపై ఈసీ ఆదేశాలు పాటించరా...

ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన సర్క్యులర్‌లో ఇంటింటికి వెళ్లి పింఛన్లు ఇవ్వొద్దని ఎక్కడ్కైనా ఉందా? పింఛన్ దారులు ఇబ్బంది పడకుండా సజావుగా ప్రక్రియను కొనసాగించాలని చెప్పింది. కేవలం వాలంటీర్లను మాత్రమే దూరం పెట్టాలని చెప్పింది. ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోమని చెప్పంది. దాన్నే మేము ప్రశ్నించాం. ఎలక్షన్ కమిషన్ అంతస్పష్టంగా ఆదేశాలు ఇచ్చినా ఇక్కడ ఉన్న చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి, వైసీపీకి కొమ్ముకాస్తున్న కొంతమంది అధికారుల వల్ల వృద్ధులు అకారణంగా ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. అదే మేము చెబుతున్నాం.

### వైసీపీ దుష్ప్రచారంపై ఎందుకు సీఐడీ కేసు పెట్టలేదు?

ఇవాళ వైసీపీ ఆధ్వర్యంలో రకరకాలుగా వాయిస్ కాల్స్, మెసే జ్‌లతో పింఛన్లను టీడీపే అడ్డుకుందని దుష్ప్ర చారం చేస్తుంటే దానిపై సీఐడీ ఎందుకు కేసు పెట్టడం లేదు. దానిపై ఫిర్యాదు చేశాం కదా. మేము నిజాలు చెబుతుంటే మాపై సీఐడీ కేసులు పెడుతున్నారు. మరో వైపు మీరు ఇచ్చిన ఆదేశాలు తుంగలో తొక్కి ఒక చీఫ్ సెక్రటరీ ఇష్టానుసారంగా వ్యవహరి స్తుండటం వల్ల వృద్ధుల ప్రాణాలు పోతుంటే ఆ నెపాన్ని టీడీపీపైకి నెట్టి విష ప్రచారం చేస్తుంటే మీరు వారిపై ఎటువంటి చర్యలు తీసు కోరా? ఎన్నికలప్పుడు ప్రజలకు నిజాలు చెప్పే హక్కు మాకు లేదా? మా నేతలు చంద్రబాబు, లోకేష్‌లు ఉన్న నిజాలే ప్రజ లకు తెలియజేస్తుంటే సీఐడీ ఎంక్వైరీ వేశారు. తప్పు చేయన ప్పుడు మేము భయపడం. ఎప్పటికైనా నిజానిదే గెలుపు. ఇప్పటికైనా వైసీపీ చేస్తున్న దుష్ప్రచారంపై వెంటనే ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకోవాలి.

### ఫారం 12 తీసుకోని వారికి అవకాశం

పోస్టల్ బ్యాలెట్‌పై వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టాలి. ఎవరి కైతే ఫారం 12 ఇవ్వలేదో వారికి మళ్లీ మే 7,8 తేదీలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకు వాళ్ల సొంత నియో జకవర్గాల్లో ఉన్న ఫెసిలిటేషన్ సెంటర్లలో ఇచ్చే అవకాశం ఉంది. ఉద్యోగస్తులు ఈ అవకాశం వినియోగించుకోవాలి. ఎన్నికల ప్రక్రియ సజావుగా జరగడానికి టీడీపీ అన్ని రకాలుగా అధికా రులకు, ఎన్నికల కమిషన్‌కు సహకరిస్తుంది. అధికారంలో ఉన్న పార్టీలాగా గుండాయిజం, రౌడీయిజం చేయడం మాకు తెలియదు. ఎన్నికల కమిషన్ కూడా వెంటనే మేము అడిగిన సమాచారం అందించి పారదర్శక ఎన్నికలకు సహకరించాలని కోరారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 06, మే 2024




## గజదొంగ ముఖ్యమంత్రిని రాష్ట్రం నుంచి
# తరిమితరిమి కొట్టండి..

- నెలరోజుల్లో రాష్ట్రానికి శని వదిలి ప్రజాప్రభుత్వం రాబోతోంది
- ఎన్ని కేసులు పెడతావో పెట్టుకో... ఈ లోకేష్ తగ్గేదే లేదు
- కూటమి విజయదుందుభి వార్తలతోనే అరాచక శక్తులు పరార్
- చంద్రబాబు సీఎం అయిన వందరోజుల్లో రాష్ట్రానికి పెట్టుబడుల వరద
- పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేసి గోదావరి జిల్లాలకు న్యాయం చేస్తాం
- ఏలూరు యువగళం సభలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్

**ఏలూరు:**
మన ఇంట్లో దొంగలు పడితే ప్రజలంతా తిరుగుబాటు చేసి తరిమికొడతాం. రాష్ట్రంలో ముఖ్యమం త్రిగా 420 ఉన్నారు, ఆయన ఆస్తులకన్నా కేసులు లిస్టు పెద్దది, రాబోయే ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా తిరుగుబాటు చేసి గజదొంగను తరిమితరిమి కొట్టాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపునిచ్చారు. ఏలూరు క్రాంతి కళ్యాణ మండపం వద్ద జరిగిన యువగళం సభలో యువనేత లోకేష్ యువతనుద్దేశించి మాట్లాడారు. కార్యక్రమానికి జర్నలిస్టు గోపి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ సందర్భం గా లోకేష్ మాట్లాడుతూ... నెలరోజుల్లో రాష్ట్రం నుంచి శనిపోతోంది, ప్రజా ప్రభుత్వం రాబోతోంది. ఇప్పుడు ఏ నోట విన్నా జరుగు జరుగు జగన్..ఖాళీ చేయి కుర్చీ అనే నినాదమే వినిపిస్తోంది. ఎన్నికల ఫలితాల్లో కూటమి విజయ దుందుభి మోగిస్తోందన్న వార్తలతోనే రౌడీలు, గూండాలు, స్మగ్లర్లు, గంజాయి, బ్లేడ్ బ్యాచ్ లు రాష్ట్రం వదిలి పారిపోతారు. అయితే ఎక్కడికి వెళ్లినా వారిని వదిలిపెట్టను. భూమండలంలో ఎక్కడున్నా పట్టుకొచ్చి వడ్డీతో సహా చెల్లిస్తాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై మాట్లాడినందుకు నాపై తాజాగా సీఐడీ కేసుపెట్టారు, మై డియర్ జగన్ ఎన్ని కేసులు పెట్టుకుంటావో పెట్టుకో. ఈ లోకేష్ తగ్గేదే లేదు. ఈ ప్రభు త్వంలో ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు. ఇప్పుడు నాపై 24వ కేసు పెట్టారు. 2014కి ముందు ఏనాడు నాపై కేసులేదు. ఏనాడూ తప్పు చేయలేదు. నిప్పులాగా బతికాను. జగన్‌లా పరదాలు కట్టుకుని తిరగలేదు. చెట్లు నరకలేదు.. దమ్ముధైర్యంతో ఉన్నాం. తప్పుచేయలేదు కనుకే ప్రజల ముందుకు ధైర్యంగా వచ్చాం. బాంబులకే భయపడని కుటుంబం మాది..నీ చిల్లర కేసులకు భయపడతారా? చంద్రబాబును అక్రమంగా తప్పుడు కేసుల్లో ఇరికించి 53 రోజులు జైలులో పెట్టారు. అదే సింహం జగన్‌ను ఇప్పుడు వేటాడుతోంది. చట్టాన్ని ఉల్లంఘించిన వారి కోసమే ఎర్రబుక్ పెట్టా. ఈ బుక్ సుప్రీంకోర్టు వరకు వెళ్లింది. చట్టాన్ని అతిక్రమించి ప్రజలను వేధించిన వారి పేర్లు ఎర్రబుక్‌లో రాశా. అటువంటి వారిపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేసి కఠిన చర్యలు తీసుకుంటాం.

### అది ముమ్మాటికీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్టే

జగన్ ప్రభుత్వం తాజాగా తెచ్చిన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ముమ్మాటికీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్టే. వైసీపీ నాయకులు భూములు కొట్టేసేందుకే ఈ నల్లచట్టం. రూపాయి రూపాయి కూడబెట్టి తాత,తండ్రులు వారసుల కు భూమిలిస్తే జగన్ ఫొటోలు వేసుకోవడమేమిటి? సర్వే రాళ్లపై కూడా ఫొటోలే. ఈ యాక్ట్ ప్రకారం ఒరిజినల్స్ తమ వద్ద ఉంచుకుని ప్రజలకు జెరాక్స్ ఇస్తారట. భూమి ఎవరిదో అధికారులే నిర్ణయిస్తారట. భూకబ్జాలతో గత ఐదేళ్లుగా జనాన్ని ఎన్ని ఇబ్బందులు పెట్టారో చూశాం. అటువంటి వాటిని చట్టబద్ధం చేసేందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్. జగన్‌కు ఇంకొక అవకాశం ఇస్తే మీ బిడ్డను అని భూమి లాక్కుంటాడు. మీ భూమి నాది అంటాడు. చంద్ర బాబు స్పష్టంగా చెప్పారు. ప్రభుత్వం ఏర్పడ్డాక రెండో సంతకం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు దస్త్రంపైనేనే ఉంటుంది. మళ్లీ పాత చట్టం తెస్తాం.. పట్టాదారు పాస్ పుస్తకాలపై జగన్ ఫొటో ఉండదని స్పష్టం చేశారు.

### ముఖ్యమంత్రిగా జగన్ ఘోరంగా ఫెయిల్


జగన్ స్కూలులోనే ఫెయిల్, కాలేజీలో ఫెయిల్, ప్రతిపక్ష నాయకుడిగా ఫెయిల్, ముఖ్యమంత్రిగా ఘోరంగా ఫెయిల్. అడుగడుగునా ప్రజల ఇబ్బందులు ఇబ్బందులు పడుతున్నారు. నిత్యావసర వస్తువుల ధరలు, రైతుల ఆత్మహత్యలు పెరిగి పోయాయి. బడుగు, బలహీనవర్గాలపై యథేచ్ఛగా దాడులు చేస్తున్నారు. జగన్ సర్కారు నూటికి నూరుశాతం ఫెయిల్యూర్ ప్రభుత్వం. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేకపోవడానికి గంజాయి ప్రధాన కారణం. గంజాయి మాఫియాలతో పచ్చని కుటుంబాలు నాశనమవుతున్నాయి. దిశ చట్టం లేకుండా పోలీసుస్టేషన్లు పెట్టారు. లేని చట్టం కారణంగా మహిళలను వేధించే సైకోలకు వెంటనే బెయిల్ వస్తోంది. రౌడీలు, బ్లేడ్ బ్యాచ్‌లు బహిరంగంగా తిరుగుతున్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి వందరోజుల్లో గంజాయికి ఫుల్‌స్టాప్ పెడతాం. స్మగ్లర్లను వెంటాడతాం. వందరోజుల్లో రాష్ట్రంలో గంజాయి లేకుండా చేస్తాం.

### ఒక్క అవకాశం పేరుతో రాష్ట్రానికి తీరని నష్టం

గత ఎన్నికల్లో ఒక్క అవకాశం పేరుతో ఎంత నష్టపోయాం, రాజధాని లేదు, పోలవరం నాశనమైంది. పెట్టుబడులు, ఉద్యోగాలు పోయాయి. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకమైంది. గతంలో 10 ఓట్ల తేడాతో రాష్ట్రంలో ఓ ఎంపి అభ్యర్థి ఓడారు. మంగళగిరిలో 2014లో 12 ఓట్లతో టీడీపీ అభ్యర్థి ఓడారు. యువత ఎక్కడ ఉన్నా ఎన్నికల సమయానికి వచ్చి ఓటు వినియోగించుకోండి. గత ఐదేళ్లుగా రాష్ట్ర యువత చాలా నష్టపోయారు. రాష్ట్రానికి అత్యధిక పన్నులు కట్టే అమర్ రాజా విస్తరణ యూనిట్ వైసీపీ వేధింపులతో తెలంగాణాకు వెళ్లిపోయింది. పొల్యూషన్, లేబర్ శాఖలతో వారిని వేధించారు. పెట్టుబడిదారులకు భరోసా కలగాలంటే కూటమి అభ్యర్థులు 160 స్థానాలు గెలవాలి. జీవితంలో జగన్ సీఎం కాడని భరోసా వస్తేనే పెట్టుబడులు వస్తాయి. చంద్రబాబు సీఎం అయిన వందరోజుల్లో రాష్ట్రానికి పరిశ్రమలు వరదలా వస్తాయి. అధికారంలోకి వచ్చాక గోదావరి జిల్లాల్లో పెండిరగ్‌లో ఉన్న పోలవరం, చింతలపూడి లిఫ్ట్ వంటి సాగునీటి ప్రాజెక్టులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేస్తాం. గత ప్రభుత్వం 72 శాతం పూర్తిచేసిన పోలవరం ప్రాజెక్టుకు జగన్ రివర్స్ టెండరింగ్ బ్రేక్ వేశారు. ప్రజాప్రభుత్వం వచ్చాక ఆగిపోయిన అభివృద్ధి కార్య క్రమాలను తిరిగిగి ప్రారంభిస్తాం. జగన్ బటన్ నొక్కుతున్నాడు. కానీ ఆ బటన్‌కు కరెంటు లేదు..డబ్బులు పడటం లేదు. కాలేజీ వాళ్లు హాల్ టిక్కెట్లు, మార్కులు లిస్టులు ఇవ్వాలంటే డబ్బు కట్టాలని అంటున్నారు. ఉమ్మడి మేనిఫెస్టోలో పొందుపర్చిన విధంగా పాత స్కూలు ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానం అమలుచేస్తాం. కళాశాలల్లో ఆగిపో యిన మార్కుల లిస్టులను వన్‌టైమ్ సెటిల్‌మెంట్ చేసి విద్యార్థులకు అప్పగిస్తాం.

### సింగిల్ సింహం మట్టికరవడం ఖాయం

ముఖ్యమంత్రి జగన్ సింహం సింగిల్ అంటున్నాడు. సింహం ఎక్కడైనా పరదాలు కట్టుకుని వస్తుందా, వేటా డేందుకు రెండు సింహాలు వచ్చాయి, ఒకటి చంద్రబాబు, రెండు పవనన్న. జగన్ నీ టైమ్ అయిపోయింది.



మే 13న రెండు సింహాల మధ్య నువ్వు మట్టి కరవడం ఖాయం. జగన్ నేను అనాధను అంటున్నాడు. తండ్రిని చంపి జడ్జి ముందు నేను అనాధను..కాపాడమని అడిగినట్లుగా ఆయన వ్యవహారశైలి ఉంది. ఎన్నికలప్పుడు జగన్ రెండు డ్రామాలు రక్తికట్టిస్తారు. మొదటిది శవరాజకీయాలు, రెండోది సానుభూతి. 2014లో తండ్రి శవాన్ని వాడారు. 2019లో బాబాయి శవాన్ని వాడారు. ఇటీవల పెన్షన్లు ఇవ్వకుండా 32 మంది వృద్ధులు చంపి ఆ శవాలతో రాజకీయం చేయాలని చూశారు. ఇటీవల జగన్‌పై స్పెషల్ గులకరాయి పడిరది. ఆ రాయి సీఎంకు తగిలి, తర్వాత వెల్లంపల్లి రెండుకళ్లకు తగిలిందట.

గులకరాయి కూడా కోడికత్తిలాంటిదే. సీఎం బస్సుయాత్ర చేసేటప్పుడు తొలిరోజు చిన్నగా ఉన్న బ్యాండేజి శ్రీకాకుళం వెళ్లాక పెద్దదైంది. కనీసం అక్కడ మరక కూడా లేదు. జగన్ సినిమాల్లోకి వెళ్లి ఉంటే బ్రహ్మానందంకు పోటీపడేవారు. గతంలో కోడికత్తి తర్వాత బాబాయ్ శవం లేచింది. ఇప్పుడు ఎవరి శవం లేస్తుందోనన్నదే నా భయం.

### వెళ్లిపోయిన పరిశ్రమలను తిరిగి రప్పిస్తాం

గత టీడీపీ హయాంలో రెండు డీఎస్సీలు ఏర్పాటుచేశాం, 32 వేల మందికి టీచర్ ఉద్యోగాలు ఇచ్చాం. స్కిల్ డెవలప్ మెంట్ ద్వారా 2.2 లక్షల మంది శిక్షణ ఇవ్వగా 1.20 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయి. గతంలో పశ్చిమగోదావరిని గుండెల్లో పెట్టుకుని అభివృద్ధి చేశాం. గతంలో ఆక్వారంగాన్ని ప్రోత్సహించాం.. విద్యుత్ సబ్సిడీ ఇచ్చాం. పట్టిసీమ పూర్తిచేశాం. చింతలపూడి ప్రాజెక్టు 80 శాతం పూర్తిచేశాం. డిఫెన్స్‌కు భూములు, ఫార్మాకు భూములు కేటాయించాం. ఈ ప్రభుత్వం చేతగానితనం వల్ల అవన్నీ తెలంగాణాకు వెళ్లాయి. 2019లో ఒక్క అవకాశం మాయలో మోసపోయాం, వైసీపీ అధికారంలోకి మొదటి సంవత్సరం లోనే 2.3 లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తానన్నారు, జాబ్ లెస్ క్యాలెండర్ ఇచ్చారు, ప్రతిఏటా కానిస్టేబుల్ పోస్టులు అన్నారు..ఒక్కటీ లేదు. ఉన్న పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. 25కి 25 స్థానాలిస్తే ఢిల్లీ మెడలు వంచి ప్రత్యేక హెూదా తెస్తామన్నారు. 31 మంది ఎంపీలు అయ్యారు. ఏనాడైనా ప్రత్యేక హెూదా, నిధుల గురించి అడిగారా? పోలవరం ప్రాజెక్టు గురించి అడిగారా? ప్రభుత్వ అనాలోచిత చర్యలతో అమర్ రాజా, లులూ, రిలయన్స్, జాకీ పక్క రాష్ట్రానికి పారిపోయాయి. ఒక్క ఓటువల్ల రాష్ట్రం ఎంత నష్టపోయిందో యువత అంతా ఆలోచించాలి. ఒక నెలలో కూటమి ప్రభుత్వం వస్తుంది, తొలి సంతకం మెగా డీఎస్సీపైనే, ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. నిరుద్యోగులకు 3వేల నిరుద్యోగ భృతి ఇస్తాం. గతంలో వెళ్లిపోయిన పరిశ్రమలు రప్పించి యువతకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకుంటాం.

### బడేటి చంటి, మహేష్ యాదవ్‌లను గెలిపించండి

గోదావరి గర్జన అదిరిపోయింది, గోదావరి యూత్ పవర్ సూపర్. ద్వారకాతిరుమల ఆలయం ఉన్న పుణ్యభూమి ఈ నేల. గోదావరి వాసుల మమకారం, వెటకారం కూడా సూపర్. గోదావరి జిల్లా అమ్మాయిని పెళ్లాడాను. ఇక్కడి ప్రజల ప్రేమ, ఆప్యాయత ఎవరూ మరువలేరు. ప్రపంచానిక్ రొయ్యలు, చేపలు పంపేది గోదావరి జిల్లాల నుంచే. ఏ రంగంగలో చూసినా గోదావరి వాళు నెం.1గా ఉంటారు. కష్టాన్ని నమ్ము కున్న వాళ్లు గోదావరి వాసులు. సాంప్రదాయంగా కోడి పందాలు వేస్తారు, వచ్చే సంక్రాంతికి వచ్చి ఇక్కడ కోడిపందాలు చూస్తా. గతంలో ఇదే గడ్డపై యువగళం పాదయాత్ర చేశా. ఇప్పుడు యువగళం సభకు ఇక్కడకు రావడం నా అదృష్టం. గత ప్రభుత్వ హయాంలో 1200 కోట్లతో బడేటి బుజ్జి ఏలూరును అభివృద్ధి చేశారు, ఇక్కడి ఎమ్మెల్యేగా ఉన్న నాని కరోనా సమయంలో మంత్రిగా



ఉన్నా ఎంతోమంది చనిపోయారు బాధేస్తోంది. వైద్యఆరోగ్య మంత్రిగా పనిచేసి సొంత ప్రజల ఆరోగ్యాన్ని కాపాడలేక పోయారు.

తాగునీరు కలుషితమైనప్పుడు నేనువచ్చా..ఇప్పటికీ ఆ సమస్య పరిష్కారం లేదు. కార్పొరేటర్లు ప్రజలను వేధిస్తున్నారు. ఇదే రాజకీయం అనుకుంటున్నారు. ఎన్నికల తర్వాత అసాంఘిక శక్తులకు తగిన గుణపాఠం చెబుతాం. ఏలూరులో ఆగిపోయిన పనులన్నీ తిరిగి ప్రారంభించాలంటే కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలి.

ఆనాడు బడేటి బుజ్జి ఏ ఆశయాలతో అభివృద్ధి చేశారో అదే ఆశయాలను చంటి ముందుకు తీసుకెళ్తారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని పవనన్న చెప్పిని మాటను అందరూ గుర్తు తెచ్చుకోవాలి. ఏలూరులో భూకబ్జాదారులు, గంజాయి బ్యాచ్‌ల భరతం పట్టాలంటే చంటిని అత్యధిక మెజారిటీతో అసెంబ్లీకి పంపాలి. కేంద్రం నుంచి నిధులు రాబట్టి అభివృద్ధి చేసేందుకు ఎంపీ అభ్యర్థి మహేష్ యాదవ్‌ను గెలిపిం చాలి. ఆయన ఎంపీ అయితే నిధులు, పెట్టుబడులు తెస్తారని తెలిపారు.



5
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 06, మే 2024

# భూ మాఫియాను అంతం చేస్తాం



**ధర్మవరం:**

'ఏపీలో భూమాఫియాను అంతం చేస్తాం. రౌడీఇజాన్ని అణచివేస్తాం. బీజేపీ బతికున్నంత వరకూ తెలుగును చావనివ్వం. తిరుమల పవిత్రతను కాపాడతాం. గత ఐదేళ్లుగా ఏపీ అభివృద్ధికి ఆమడదూరంలో ఉంది. ఈ రాష్ట్రానికి చంద్రబాబు లాంటి విజనరీ సీఎం కావడం చాలా ముఖ్యం. అందుకే మేం ఆయనను కలుపుకొనిపోతున్నాం. విద్య, ఉద్యోగ, ఉపాధి కావాలంటే చంద్రబాబును సీఎం చేసుకోవలసిన అవసరం ఉంద'ని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. ధర్మవరం బీజేపీ అభ్యర్థి, బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ విజయం కోసం నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ప్రసంగించిన అమిత్‌షా.. టీడీపీ అధినేత చంద్రబాబుపై ప్రశంసల వర్షం కురిపించారు.

ఈ సందర్భంగా ఆయన ఏపీలో కూటమిని గెలిపించాల్సిన అవసరాన్ని వివరించారు. కూటమిని గెలిపిస్తే రెండేళ్లలో పోలవరం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అమరావతిని రాజధానిగా చేసేందుకే మేం మళ్లీ చంద్రబాబుతో జత కట్టాం అన్నారు.

'చంద్రబాబును మేం నిశితంగా పరిశీలించాం. ఆయన నిజాయతీపరుడు.

బాబు సీఎంగా ఉన్నప్పుడు మా కుటుంబానికి చెందిన వారు ఐటీ కంపెనీలో ఉద్యోగాలు చేశారు. అవన్నీ చంద్రబాబు తెచ్చినవే'నని ప్రశంసించారు.

కాగా అమిత్‌షా సభతో.. ధర్మవరంలో రాజకీయ పరిస్థితి మారిపోయే పరిస్థితి కనిపించిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. బీజేపీ అభ్యర్థి సత్యకుమార్ విజయానికి అమిత్‌షా ప్రచారం బాటలు వేసిందని, నియోజకవర్గంలో ఆయన పలుకుబడిని చాటిందని విశ్లేషిస్తున్నారు. ధర్మవరం సభకు అంచనాలకు మించి జనం హాజరవడం కూటమిలో సమరోత్సాహం నింపింది.

# సుజనా గెలుపు బడుగు వర్గాల జీవితాలకు మలుపు

## - దళిత,గిరిజన, బహుజన ఐక్య వేదిక

**విజయవాడ,మహానాడు:**

మంచి తనం కి నిలువెత్తు చిరునామా సుజనా చౌదరి అని.. పశ్చిమ నియోజకవర్గంలో ఆయన గెలుపు నియోజకవర్గం భవిష్యత్తుకి మలుపు అని దళిత, గిరిజన, బహుజన వేదిక నాయకులు అభిప్రాయ పడ్డారు.ఆదివారం రాత్రి చిట్టి నగర్ లోని వి కన్వేషన్ సెంటర్ లోని ఆవరణలో జరిగిన ఆత్మీయ సదస్సులో మాల మహా సభ నాయకులు మల్లెల వెంకట్రావ్ మాట్లాడుతూ దళితుడ్ని హత్య చేసిన వ్యక్తిని తన వెంట తిప్పుకోవడం ద్వారా జగన్ దళిత వ్యతిరేఖి అని రుజువైందని అన్నారు. దళితులకు మేలు జరిగే 27 కార్పొరేషన్ పథకాలు రద్దుచేసి జగన్ దళితులకు ద్రోహం చేశాడు అన్నారు.మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నేత పేరిపోగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎస్. సి వర్గీకరణ నరేంద్ర మోడీ ద్వారానే సాధ్యం అవుతుందని నమ్ముతున్నాం అని అందుకే ఎన్. డి. ఏ కి మద్దత్తు ఇస్తున్నామన్నారు. వర్గీకరణ జరిగిన రోజుల్లో వేలాది ఉద్యోగాలు మాదిగలకు దక్కాయని ఇప్పుడు మళ్ళీ చంద్రబాబు ప్రభుత్వం వస్తే మాదిగలకు మేలు జరుగుతుంది అని భావిస్తున్నాం అన్నారు. జాతి స్థాయిలో పలుకుబడి ఉన్న సుజనా చౌదరి గారి ద్వారా వర్గీకరణ సాధ్యమవుతుందని నమ్ముతున్నామన్నారు. సుజనా ఓడిపోతే అది బలహీన వర్గాలు ఓటమి అవుతుందని అన్నారు.రెల్లి కుల సంఘం జాతీయ అధ్యక్షులు భూపతి అప్పారావు మాట్లాడుతూ మా ఉద్యోగాలు మాకే కావాలని సఫాయి కర్మచారి నిధులు జగన్ ప్రభుత్వం డైవర్ట్ చేస్తుందన్నారు. సుజనాన్ని గెలిపిస్తేనే పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి చెందని అప్పారావు అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక రెల్లి కులానికి సంబంధించిన పారిశుద్ధ కార్మికుల కోసం ప్రత్యేక జీ. వో విడుదల చేసి మా ఉద్యోగాలు మాకు ఇచ్చేలా చేయాలన్నారు. వడ్డెర సంఘం నేత వేముల సీతారాం మాట్లాడుతూ వడ్డెర సంఘం ఇప్పటికే సుజనా చౌదరికి మద్దతు పలికిందని అన్నారు. వడ్డెరలను




ఎస్టీలుగా మార్చే డిమాండ్ సాధన కేంద్ర ప్రభుత్వం చేస్తుందని నమ్ముతున్నామన్నారు. అమరావతి బహుజన జేఏసీ నాయకులు పోతుల బాలకోటయ్య మాట్లాడుతూ అమరావతి అంగుళం కదలకుండా నిలిచింది కేవలం సుజనా సహకారం అన్నారు. రాష్ట్రానికి ఎనలేని సేవలు చేసిన సుజనా లాంటి గొప్ప మనసున్న వ్యక్తి పశ్చిమ నియోజకవర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థి కావడం ఈ ప్రాంత వాసులు అదృష్టం అన్నారు.నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు కే వి రామారావు మాట్లాడుతూ స్పా సె%శీ%టర్స్ లో సెలూన్ విభాగం లేకుండా ప్రత్యేక జీవో తీసుకురావాలి అని కోరారు.కార్యక్రమాన్ని సమన్వయం చేసిన ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఆర్ డి. విల్సన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో 11 విద్యాసంస్థలు తీసుకురావడంలోనూ,అమరావతి కి నిధులు తీసుకురావడంలోనూ ఎనలేని కృషిచేసిన సుజనా చౌదరి గెలుపు బీజేపీ పార్టీ కి మరింత శక్తి ఇస్తుంది అన్నారు.

సమావేశం లో జనసేన నేత అడ్వకేట్ రజిని, తెలుగు దేశం నాయకుడు నాగుల్ మీరా, పైలా వాసుదేవ్, రెల్లి కుల సంఘం రాష్ట్ర నాయకులు నాగ శంకర్ తదితరులు పాల్గొన్నారు





# బీజేపీది భీకర సమరమా?
# బంతిపూల యుద్ధమా?

- ఇప్పటిదాకా జగన్ సర్కారును విమర్శించని బీజేపీ బాసులు
- జగన్‌పై విమర్శలకు ప్రధాని మోదీ సైతం మౌనమే
- అదే తెలంగాణలో కాంగ్రెస్-బీఆర్ఎస్‌పై నిప్పులు
- అమిత్‌షాదీ అదే దారి
- ఏపీలో జగన్ సర్కారుపై దాడిలో మౌనరాగం
- గడ్కరీ కూడా పొడిమాటలే
- మోదీ-అమిత్‌పై పల్లెత్తు విమర్శ చేయని జగన్
- బీజేపీ రాష్ట్ర నేతలపైనే వైసీపీ నేతల గురి
- మోదీ-అమిత్‌షా రాకపై కూటమి నేతల ఆసక్తి
- జగన్‌పై యుద్ధమా? బంతిపూల యుద్ధమా?
- మౌనరాగమా? కురుక్షేత్రమా?

(మార్తి సుబ్రహ్మణ్యం)

జాతీయ పార్టీ బీజేపీ రాష్ట్రానికో విధానం పాటిస్తుందా? తెలంగాణలో కాంగ్రెస్-బీఆర్ఎస్‌ను దునుమాడుతున్న ఢిల్లీ బాదుషాలు, ఏపీలో మాత్రం జగన్‌పై ఎందుకు మౌన రాగం ఆలపిస్తున్నారు? కేసీఆర్-రేవంత్‌పై విరుచుకుపడుతున్న మోదీ-అమిత్‌షా, ఏపీలో జగన్‌పై ఎందుకు 'దత్త'ప్రేమ ప్రదర్శిస్తున్నారు? తెలంగాణ తరహాలో ఏపీలో కూడా జగన్‌పై ఎందుకు యుద్ధం ప్రకటించడం లేదు? పొడిపొడి మాటలతో బంతిపూల యుద్ధం ఎందుకు చేస్తున్నారు? మరి కీలకమైన పోలింగ్‌కు ముందు రాష్ట్రానికి వస్తున్న మోదీ-షాలు ఇప్పుడైనా జగన్‌పై మాటల యుద్ధం చేస్తారా? లేక దెబ్బతగులుతుందన్న మొహమాటంతో, బంతిపూల యుద్ధం చేస్తారా?.. ఇవీ.. ఎన్డీయే కూటమి శ్రేణుల సందేహాలు.

ఏపీలో టీడీపీ-జనసేనతో జట్టు కట్టిన బీజేపీ వ్యవహారం, ఇష్టంలేని కాపురం.. బలవంతపు బ్రాహ్మణార్థం మాదిరిగానే కొనసాగుతోంది. రాష్ట్రానికి ప్రచారం కోసం వస్తున్న ఢిల్లీ అగ్రనేతలెవరూ, కూటమి ప్రత్యర్థి జగన్‌పై పల్లెత్తు మాట అనడం లేదు. ఎంతసేపటికీ కేంద్ర పథకాలకు సంబంధించిన సొంత ప్రచారమే తప్ప, జగన్ సర్కారు అవినీతి గురించి ప్రస్తావించేందుకు తెగ మొహమాట పడిపోతున్నారు. అంటే బీజేపీ నేతల వాడుక భాషలో చెప్పాలంటే.. వారికి 'పై నుంచి' ఆదేశాలు లేవన్న మాట! అందుకే మౌనరాగం అన్నది సుస్పష్టం. మరి పైనుంచి ఆదేశాలు వచ్చేది ఎప్పుడు పోలిం తర్వా తనా? ఫలితాల ప్రకటనకు ముందా? అన్నది కూటమి నేతల మరో సందేహం.

అసలు బొప్పూడి సభకు వచ్చిన ప్రధాని మోదీనే జగన్‌పై దత్తప్రేమ ప్రదర్శించి, కూటమిని ఖంగుతిని పించారు. ఆ సభలో ఆయన జగన్‌పై పల్లెత్తు విమర్శ చేయలేదు. తెలంగాణ, పశ్చిమ బెంగాల్, కర్నాటక, ఢిల్లీ వంటి బీజేపీయేత రాష్ట్రాల ప్రచార సభల్లో మోదీ అక్కడి ముఖ్యమంత్రులపై విరుచుకుపడుతుంటారు. అలాంటిది కూటమి ఉన్న ఏపీలో మాత్రం వైసీపీ సీఎం జగన్‌ను పల్లెత్తు మాట అనరు. పొడి పదాలతో విమర్శలు అయిం దనిపిస్తుంటారు.

మోదీ బొప్పూడి సభలో జగన్‌పై ఎలాంటి విమర్శలు చేయకపోవడంతో, కూటమి నిరాశ చెందిందన్న వార్తలు జాతీయ మీడియాలో సైతం వచ్చాయి. అయినప్పటికీ మోదీ దిద్దుబాటుకు దిగలేదు. సహజంగా ఒక రాష్ట్రంలో వారి మనోభావాలు గుర్తించడం మర్చిపోయిన సందర్భంలో జాతీయ పార్టీలు.. తాము మర్చిపోయిన అంశంపై ట్వీట్ చేసి, వారిని మెప్పిస్తుంటాయి. కానీ బీజేపీ జాతీయ నాయకత్వం ఆపని చేయలేదంటే.. జగన్‌ను విమర్శించడం ఇష్టం లేదని, మెడపై తల ఉన్న ఎవరికయినా అర్ధమవుతుంది. మోదీ తర్వాత రాష్ట్ర పర్యటనలకు వచ్చిన ఏ కేంద్రమంత్రి కూడా జగన్‌పై విమర్శలు చేయలేదంటే, వారికి పార్టీ నుంచి ఆ మేరకు స్పష్టమైన ఆదేశాలున్నట్లే లెక్క.

పోనీ మోదీ సాఫ్ట్‌వేర్-అమిత్‌షా హార్డ్‌వేర్ అన్న ప్రచారం ప్రకారం చూసినా.. ఆయనదీ అదే దారి. ఇటీవల రాష్ట్రానికి వచ్చిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కూడా, జగన్ సర్కారుపై మొహమాటంతో బంతిపూల యుద్ధం చేశారు. రాష్ట్రానికి వస్తున్న కేంద్రమంత్రులెవరూ జగన్‌పై విమర్శల జోలికి వెళ్లకుండా జాగ్రత్తపడుతుండటం అనేక అనుమానాలకు దారితీస్తోంది. దానితో బీజేపీ-జగన్ ఇంకా కలిసే ఉన్నారన్న సంకేతాలు క్షేత్రస్థాయికి వెళ్లేందుకు కారణమయింది.

దీనిని బ్రేక్ చేసి.. 'జగన్‌పై మేము చేసేది బంతిపూల యుద్ధం కాదు. భీకర సమరమే'నని నిరూపించుకునే, చివరి అవకాశం బీజేపీకి మరోసారి వచ్చింది. రాష్ట్రంలో ప్రధాని మోదీ-హోంమంత్రి అమిత్‌షా పర్యటించనున్నారు. ఆ సందర్భంగానయినా వారిద్దరూ జగన్ సర్కారుపై విమర్శల దాడి చేసి, " తాము జగన్‌తో లేము. కూటమితోనే ఉన్నామ"న్న సంకేతాలు ఇవ్వాల్సి ఉంది. ఆ సంకేతాలు ఇస్తేనే, బీజేపీకి క్షేత్రస్థాయిలో టీడీపీ-జనసేన ఓట్ల బదిలీ జరుగుతుందన్నది కూటమి నేతల మనోగతం.

కానీ దానికి భిన్నంగా.. జగన్ సర్కారుపై మొహమాటంతో, మళ్లీ బంతిపూల యుద్ధమే చేస్తే మాత్రం, జగన్‌తో బీజేపీ బంధం విడదీయలేనిదన్న సంకేతాలు వెళ్లడం ఖాయం. టీటీడీ ఈఓ ధర్మారెడ్డిని బదిలీ చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి రాసిన లేఖను, చెత్తబుట్టలో వేసిన కేంద్రం.. జగన్ సిఫార్సు మేరకు ఆయన డెప్యుటేషన్ పొడిగించిన వైనం, బీజేపీ-జగన్ బంధాన్ని బయటపెట్టిన విషయం తెలిసిందే. మరి బీజేపీ కూటమి ధర్మం పాటిస్తుందా?.. లేక జగన్‌తో 'మిత్ర' ధర్మం పాటిస్తుందా అన్నది, మోదీ-అమిత్‌షా ప్రసంగాలతో మరోసారి తేలిపోనుంది. అటు వైసీపీ వైఖరి కూడా ఈ విషయంలో వింతగానే ఉంది. రాష్ట్రంలో బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి, జాతీయ కార్యదర్శి సత్యకుమార్, కేంద్రమాజీ మంత్రి సుజనా చౌదరి, ఎంపి సీఎం రమేష్‌ను విమర్శిస్తూ వారికి వ్యతిరేకంగా తమ సొంత మీడియాలో కథనాలు రాస్తోంది. కానీ పార్టీ మూలస్తంభాలయిన మోదీ-అమిత్‌షాను మాత్రం, జగన్ నుంచి సజ్జల వరకూ ఒక్క విమర్శ చేయకపోవడం మరో గమ్మతు.

# మంగళగిరిలో నారా బ్రాహ్మణి ప్రచార హోరు

### ఎయిమ్స్ ఎకో పార్క్ దగ్గర వాకర్స్‌తో...
### ఉండవల్లి కరకట్టపై మత్స్యకారులతో మాటామంతీ
### మంగళగిరిని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని హామీ

**మంగళగిరి, మహానాడు:**

ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి ఎయిమ్స్ ఆవరణలోని ఎకో పార్క్‌ను నారా బ్రాహ్మణి సందర్శించారు.







వాకర్స్‌తో ముఖాముఖీ నిర్వహించారు. గడిచిన ఐదేళ్లుగా ఈ పార్క్ నిర్వహణకు తమ సొంత డబ్బులు పెట్టుకుంటున్నామని ప్రభుత్వం నుంచి ఎటువంటి సహకారం లేదని వాకర్స్ బ్రాహ్మణి దృష్టికి తీసుకొచ్చారు. పార్క్ ప్రవేశ రుసుము రద్దు చేయాలని, ట్రాక్‌లు నిర్మించాలని, మంగళగిరిలో వాకర్స్ సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు స్థలం కేటాయించి షెడ్డు నిర్మించాలని వాకర్స్ కోరారు. సానుకూలంగా స్పందించిన బ్రాహ్మణి అధికారంలోకి రాగానే అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఎకో పార్క్ ను మరో కేబీఆర్ పార్క్‌లా తీర్చిదిద్దుతామన్నారు. మంగళగిరి అభివృద్ధిపై నారా లోకేష్ ప్రత్యేక దృష్టి పెట్టారని, ఇక్కడి ప్రజలందరికీ సంక్షేమం అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

### మత్స్యకారులతో మాటామంతీ

మత్స్యకారులను అన్ని విధాలా ఆదుకుంటామని, వారికి సంక్షేమం అందేలా చర్యలు తీసుకుంటామని నారా బ్రాహ్మణి భరోసా ఇచ్చారు. ఉండవల్లి కరకట్ట దగ్గర కృష్ణానదిలో చేపలు పట్టి అమ్మకం సాగించే మత్స్యకా రులతో నారా బ్రాహ్మణి మాట్లాడారు. వారి సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. చంద్రబాబు హయాంలో చేపలు పట్టుకునేందుకు రెండెకరాల స్థలం ఇచ్చారని గడిచిన ఐదేళ్లలో కనీసం ఇక్కడ మార్కెట్ కూడా ఏర్పాటు చేయలేదని మత్స్యకారులు వాపోయారు. కరోనా సమయంలో ప్రభుత్వం ఆదుకోకపోవడం తో తిండి లేక అల్లాడుతున్న 4 వేల మందికి నారా లోకేష్ భోజనం పెట్టి నిత్యావసర వస్తువులు అందించారని చెప్పారు. ఇళ్ల స్థలాలు కేటాయించాలని, చేపటల మార్కెట్ ఏర్పాటు చేయాలని, వేట లేని సమయంలో ఉపాధి కల్పించాలని, తమ బిడ్డల పెళ్లిళ్లు చేసుకోవడానికి కల్యాణ మండపం కట్టించాలని మత్స్యకారులు బ్రాహ్మణిని కోరారు. అధికారంలోకి రాగానే హామీలన్నీ నెరవేరుస్తామని, ఉచితంగా ఇంటి స్థలాలతో పాటు కమ్యూనిటీ హాలు కట్టించి ఇస్తామని చెప్పారు. మత్స్యకారుల సంక్షేమానికి చంద్రబాబు అనేక పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేశారని రాబోయే రోజుల్లో మరింత సంక్షేమం అందేలా చర్యలు తీసుకుంటారని ఆమె భరోసా ఇచ్చారు.







జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 06, మే 2024



# కూటమి ప్రభుత్వం పెద్దన్నలా పని చేస్తుంది

- అన్ని కులాలను, మతాలను, వర్గాలను కలుపుకొని వెళ్తాం
- హెలీప్యాడ్లు తవ్వేసే ఉగ్రవాద వైసీపీని ఇంటికి పంపాలి
- బయటికి క్లాస్ వార్ అనే జగన్, చేసేదంతా గుత్తాధిపత్యమే
- జగన్ ల్యాండ్ గ్రాబింగ్ యాక్టు జీవో ఎందుకు తెచ్చారు?
- చెల్లికే ఆస్తులివ్వని వాడు మనకేం న్యాయం చేస్తాడు
- పోలవరం గురించి అడిగితే డ్యాన్సులు చేసే మంత్రి మనకు వద్దు
- పొన్నూరు వారాహి విజయభేరీ సభలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్

**పొన్నూరు:** కూటమి ప్రభుత్వం వస్తే సంక్షేమ పథకాలు మొత్తం రద్దవుతాయని జగన్ విష ప్రచారం మొదలుపెట్టాడు. సంక్షేమ పథకాలు ఏవీ జగన్ తాత సొత్తు కాదు. ప్రజల నుంచి



తీసుకున్న పన్నులు ద్వారానే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాడు తప్ప జగన్ ఇంట్లో సొమ్ము ఇవ్వడం లేదు. కూటమి ప్రభుత్వంలో మెరుగైన సంక్షేమ పథకాలు అందిస్తాం. కూటమి మేనిఫెస్టో పూర్తి స్థాయిలో అమలయ్యే బాధ్యత తీసుకుంటాం' అని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. వృద్ధులకు ఇచ్చే పింఛను తనే తీసుకువచ్చినట్టు జగన్ చెబుతున్నాడు... దళిత ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య తన హయాంలో తల్లి చెప్పిన చిన్న మాటను ఆలోచనగా తీసుకుని వృద్ధులకు పింఛన్ పథకం తీసుకువచ్చారు. దీన్ని జగన్ చెప్పడు. మొత్తం అన్నీ నేనే తీసుకువచ్చాను. సంక్షేమ పథకాలు అన్నీ తనే పంచుతున్నానని చెప్పుకుంటాడ'న్నారు. కూటమి ప్రభుత్వంలో ఏ వర్గానికి అన్యాయం జరగదనీ, కులాలు, మతాలు దాటి అందరినీ సమంగా చూసే పాలన ఉంటుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఒక పెద్దన్న బాధ్యత తసుకుంటుందని స్పష్టం చేశారు. ఆదివారం పొన్నూరులో జరిగిన వారాహి విజయభేరీ సభలో ప్రసంగించారు. పొన్నూరు అసెంబ్లీ అభ్యర్థి ధూళ్లిపాళ్ళ నరేంద్ర, గుంటూరు లోక్ సభ అభ్యర్థి డా. పెమ్మసాని చంద్రశేఖర్ లను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. "జగన్ నేను నాన్ లోకల్ అని చెబుతున్నాడు. మా నాన్న ఒక ప్రభుత్వ ఉద్యోగి కావడం వల్ల మా కుటుంబం పలు ప్రాంతాల్లో ఉండాల్సి వచ్చింది. నేను పుట్టింది బాపట్లలో, పెరిగింది పల్నాడు, నెల్లూరుల్లో. నేను గుంటూరు కారం లాంటి వాడిని. అది జగన్ గుర్తు పెట్టుకోవాలి.

### హెలీప్యాడ్ తవ్వేయడం ఉగ్రవాద చర్య

నేను వస్తున్నానని తెలియగానే వైసీపీ నాయకులు రాత్రికి రాత్రి నా హెలీకాప్టర్ దిగే హెలీప్యాడ్ తవ్వేశారు. దాన్ని ఎవరూ చూసుకోకుండా ఉంటే జరిగే నష్టానికి ఎవరు బాధ్యత వహిస్తారు. హెలీప్యాడ్ తవ్వేయడం అనేది ఉగ్రవాద చర్య కిందకు వస్తుంది. దీనిపై కూటమి ప్రభుత్వం రాగానే కచ్చితంగా తగిన చర్యలు తీసుకుంటాం. కూటమి ప్రభుత్వంలో శాంతి భద్రతలు చాలా బలంగా ఉంటాయి. సహజ వనరులపై వైసీపీ నాయకులు గుత్తాధిపత్యం చెలాయిస్తున్నారు. ఇసుక, మద్యం, ఎర్రమట్టి ఆఖరికి డెయిరీల్లో కూడా వీరిదే గుత్తాధిపత్యం ఉండాలి. ప్రజా సభల్లో క్లాస్ వార్ అని చెప్పే జగన్ చేసేవన్నీ గుత్తాధిపత్యం పనులే. తప్పు జరిగితే కచ్చితంగా ప్రజలే తిరగబడాలి. సహజ వనరులు ఏ ఒక్కరివీ కాదు. అవి జాతి సంపద.

పోలవరం గురించి అడిగితే డ్యాన్సులు వేసే మంత్రి

జలవనరులు శాఖ మంత్రికి ప్రాజెక్టుల మీద పూర్తి అవగాహన ఉండాలి. మన నోటి పారుదల శాఖ మంత్రికి మాత్రం ప్రాజెక్టుల గురించి తెలియదు. డ్యాముల గురించి అర్థం కాదు. పోలవరం ఎప్పుడు పూర్తి చేస్తావంటే నాకేం తెలుసు అని సమాధానం ఇస్తారు. సినిమా పాటలకు డాన్సులు వేస్తారు. పోలవరం ధ్వంసం గురించి ప్రశ్నిస్తే అది నా పరిధిలో లేదంటాడు. 1.60 లక్షల మంది పోలవరం నిర్వాసితుల గురించి ఒక్కసారి కూడా మాట్లాడని వ్యక్తి మన జలవనరుల శాఖ మంత్రి ప్రశ్నించిన వారిపై దాడులు చేయడానికి, ఎవరైనా వస్తే హెలీ ప్యాడ్లు తవ్వించడానికి వీరికి మంత్రి పదవులు ఇవ్వలేదు. మంత్రి పదవి అనేది ఒక బాధ్యత. ఆ బాధ్యతను సక్రమంగా నిర్వహించాలి. అంబటి రాంబాబు అల్లుడే ఆయనకు ఓటు వేయొద్దని చెబుతున్నాడంటే ఇంట్లోని వారు వీరి ప్రవర్తనతో ఎంత విసిగిపోయారో అర్థం చేసుకోవాలి. వైసీపీ నాయకులు పూర్తి స్థాయిలో కులాలను తిట్టడానికి మాత్రమే వాడుకుంటున్నారు. రాజకీయాల్లో వ్యక్తిగత దాడులు, హత్యలు, అసభ్యంగా మహిళలను దూషించడాలు వంటివి తీసుకువచ్చిన ఘనత వైసీపీకే దక్కుతుంది.

ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ రద్దు చేస్తామంటున్న జగన్ జీవో ఎందుకు తెచ్చారు?

వైసీపీ ప్రభుత్వం గత నెలలో జగన్ ల్యాండ్ గ్రాబింగ్ యాక్టు అమలుపై జీవో తీసుకువచ్చింది. పైలెట్ ప్రాజెక్టును ప్రకటించింది. ఇప్పుడు జనంలో ఈ చట్టం గురించి అవగాహన వస్తుండడంతో సజ్జల రామకృష్ణారెడ్డి ఈ దుర్మార్గ చట్టాన్ని రద్దు చేస్తామని చెబుతున్నారు. అసలు రద్దు చేసే చట్టానికి జీవో తీసుకువచ్చి ఎందుకు అమలు చేయాలని ప్రయత్నిస్తున్నారు. ఎన్నికల వేళ ప్రజల్లో వస్తున్న వ్యతిరేకత, తిరుగుబాటు చూసి చట్టాలను రద్దు చేస్తామని చెబుతున్నారు. కేంద్రం ముసాయిదా పంపితే దానికి జగన్ కు అనుకూలమైన నిబంధనలు విధించి ప్రజల ఆస్తులు దోచుకోవడానికి ఈ చట్టం ముసుగులో పన్నాగం పన్నారు. ఈ చట్టం వస్తే ఎవరి వద్ద ఒరిజినల్ డాక్యుమెంట్లు ఉండవు. మొత్తం జగన్ చేతిలోనే ఉంటాయి. మన ఆస్తులు ఎవరైనా అక్రమిస్తే కోర్టులకు వెళ్లడానికి లేదు. జగన్ మనుషులే పంచాయితీలు చేస్తారు. మన ఆస్తులన్నీ గాలిలో దీపాల్లా ఆరిపోతాయి.

### విద్యా, వైద్యం, ఉపాధి, సాగు, తాగునీరు, శాంతిభద్రతలకు ప్రాధాన్యం

సగటు మనిషికి అవసరం అయ్యే వాటిని కూటమి ప్రభుత్వంలో ప్రాధాన్య అంశాలుగా తీసుకుంటాం. విద్య, వైద్యం, సాగు, తాగునీరు, శాంతిభద్రతలు కాపాడేందుకు కూటమి ప్రభుత్వంలో ప్రాధాన్యత ఇస్తాం. దాడులు, దోపిడీలు, గోతులు అడిగితే బూతులు తిట్టే ఈ వైసీపీని ఇంటికి పంపాల్సిన అవసరం ఉంది. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తాం. కులాలకు అతీతంగా రాజకీయం చేస్తాం. కులాన్ని వాడుకుని ఎదిగే వ్యక్తిని నేను కాదు. వైసీపీ పాలనలో రెక్కలు వంగి మగ్గం నేస్తున్న చేనేత కార్మికులు జీఎస్టీ కట్టాలిగాని రూ. 41 వేల కోట్లు మద్యంలో దోచుకున్న వారు మాత్రం జీఎస్టీ కట్టరు. సమాజం అంతా గౌరవించే గురువులను మద్యం దుకాణాల వద్ద డ్యూటీ వేసిన ప్రభుత్వం ఇది. రోడ్డు సెస్ పేరిట పెట్రోల్ ధరలు పెంచి దోచుకున్న ప్రభుత్వం ఇది. రేషన్ బియ్యం మాఫియాని పెంచి పోషించిన పాలన ఇది.

### విషాన్ని మద్యం రూపంలో అమ్మిన ప్రభుత్వం

గత ప్రభుత్వ హయాంలో రూ. 60 ఉన్న క్వార్టర్ మద్యం బాటిల్ వైసీపీ ప్రభుత్వంలో రూ. 200 అయ్యింది. అంటే రూ. 140 జగన్ గ్యాంగ్ జేబులోకి వెళ్లిపోతున్నాయి. అత్యంత హానికరమైన మద్యాన్ని ప్రభుత్వ మద్యం దుకాణాల్లో అమ్మి ప్రత్యక్షంగా ప్రజల మరణాలకు కారణం అవుతున్న ప్రభుత్వం ఇది. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మద్యం మరణాలతో ఎన్నో కుటుంబాలు రోడ్డునపడ్డాయి. మనుషులు కళ్ల ముందే చనిపోతున్నారు. కిడ్నీ, క్లోమ గ్రంధి, లివర్, కంటి సమస్యలతో మద్యం మనుషుల ప్రాణాలు తోడేస్తుంది. ఐదుసార్లు శుద్ధి చేయాల్సిన మద్యాన్ని వైసీపీ ప్రభుత్వం ధనార్జనకు అలవాటు పడి కేవలం రెండుసార్లు శుద్ధి చేసి ప్రజలకు అందిస్తోంది. మూడు వేల బాటిళ్లు తయారు కావాల్సిన చోట 8 వేల బాటిళు తయారు చేస్తూ లాభాలు ఆర్జిస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మహిళలు 70 శాతం తమ ప్రాంతంలో వద్దు అంటే మద్యం దుకాణాలు ఎత్తి వేస్తాం. నాణ్యమైన మద్యాన్ని ప్రజలకు అందిస్తాం. కల్తీ మందు వ్యాపారులపై రౌడీ షీట్లు తెరుస్తాం.

### ఎర్రమట్టిలో రూ. 2 వేల కోట్లు దోచేశారు

ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు. అలాంటి వ్యక్తులు, వారి కుటుంబ సభ్యులు జగన్‌తో జతకట్టాక ఈ ప్రాంతంలో రూ. 2 వేల కోట్లు ఎర్రమట్టిలోనే సంపాదించారంటే ఎంత అవనీతి జరిగిందో అర్థం చేసుకోవచ్చు. జగన్ అనే చెత్త బుట్టలోకి వెళ్తే మంచి కూడా చెడుగా మారుతుంది. పొన్నూరుకు సంబంధించి కాలువల పూడిక తీత, సాగునీటి పారుదల సరిగా అమలయ్యే బాధ్యత తీసుకుంటాం. ఈ ప్రాంతంలో రేషన్ బియ్యం వ్యాపారాన్ని నిలదీసిన దళిత యువకుడిని అన్యాయంగా హత్య చేశారు. రేషన్ బియ్యం మాఫియా ఈ ప్రాంతంలో నిరాటంకంగా సాగుతోంది. దానిపై ఉక్కుపాదం మోపాలి. రైతుల వద్దనే రూ. 20 కోట్లు కమిషన్ తీసుకున్న వైసీపీ నాయకుల్ని వదిలిపెట్టం. కూటమి ప్రభుత్వంలో బ్రాహ్మణ సమాజాన్ని తగిన విధంగా గౌరవించుకుంటాం. మైనారిటీలకు అండగా నిలుస్తాం. బీజేపీ కూటమిలో ఉందని మైనారిటీలు అపోహపడాల్సిన అవసరం లేదు. హజ్ యాత్రకు ముస్లింలు ఎక్కువ మొత్తం వెళ్లేలా చొరవ తీసుకుని సౌదీ యువరాజుతో మాట్లాడి ఒప్పించిన గొప్పనాయకుడు మోదీ . ముస్లింలకు పూర్తి స్థాయి భద్రతను బీజేపీ కల్పించింది. ఏ ఒక్క పథకాన్ని ఆపలేదు. కూటమి ప్రభుత్వంలో కూడా ముస్లిం మైనారిటీలకు పూర్తి స్థాయిలో అండగా ఉంటాం. కులాలు, మతాలు చూడకుండా పాలన చేస్తాం. యువతకు నైపుణ్యం కల్పించి వారికి ఇష్టమైన పని కల్పిస్తాం. ఆరోగ్య శ్రీని నిర్వీర్యం చేసి రూ. 1200 కోట్లు బకాయిలు పెట్టిన వైసీపీ ప్రభుత్వానికి భిన్నంగా ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షల ఆరోగ్య బీమా అమలు చేస్తాం. జ్యూలియస్ రెబెరో పోలీస్ సంస్కరణలు అమలు చేసి రాజకీయ జోక్యాన్ని తగ్గిస్తాం. కూటమి ప్రభుత్వం విజయం ఇప్పటికే ఖాయం అయ్యింది. మెజారిటీ ఎంత ఇస్తారన్నది ప్రజల చేతులో ఉంది. ఈ ప్రాంతం కోసం ఎంతో కష్టపడే దూళిపాళ్ల నరేంద్ర గారిని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలి. అలాగే కూటమి ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారిని గెలిపించాలి" అన్నారు.

### వైసీపీని క్లీన్ బౌల్డ్ చేద్దాం.. రాష్ట్రాన్ని కాపాడుదాం : అంబటి రాయుడు

టీమిండియా క్రికెటర్, జనసేన పార్టీ స్టార్ క్యాంపెయినర్ అంబటి రాయుడు మాట్లాడుతూ "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే మన ప్రాంతం బాగుపడుతుంది. పొన్నూరు బిడ్డగా చెబుతున్నా వైసీపీ తప్పుడు ప్రచారాలు ఎవరూ వినవద్దు. యువతకు మంచి చేయడానికి వారు సిద్ధంగా లేరు. వైసీపీకి తెలిసింది బానిసత్వం ఒక్కటే. ప్రజలంతా పేదరికంలో, అభివృద్ధి లేకుండా బతకడమే వైసీపీ బలం. ఈ ఎన్నికల్లో కూటమికి ఓటు వేస్తే పవన్ కళ్యాణ్ గారికి ఓటు వేసినట్టే. కూటమి గెలుపు పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావడానికి తొలి మెట్టు. ఎవరికీ ఏదీ తేలిగ్గా రాదు. మనకి ఇప్పుడు సమయం



వచ్చింది. కుల, మతాలకు అతీతంగా రాష్ట్ర భవిష్యత్తు కోసం నిలబడండి. కోస్తా ప్రాంతాన్ని అభివృద్ధిలో వెనుకబడేలా చేసిన వైసీపీని క్లీన్ బౌల్డ్ చేసే అవకాశం మనకి దక్కింది. కూటమికి మద్దతు ఇచ్చి రాష్ట్రాన్ని కాపాడండి" అన్నారు.

కూటమి బలపర్చిన గుంటూరు టీడీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. "వైసీపీకి ఒక్క ఛాన్స్ ఇస్తే రాజధాని లేదు. పోలవరం లేదు. ఒక్క ఇండస్ట్రీ లేదు. ఉద్యోగం లేదు. ఉన్న ఉద్యోగానికి జీతం లేదు. ప్రజల ఆస్తికి భద్రత లేదు. బతుక్కి భరోసా లేకుండా ప్రజల జీవితాలు చిన్నాభిన్నం చేశారు. ఎన్నికల్లో గెలుపు కోసం వైసీపీ అభ్యర్థులు కులం పేరు చెబుతున్నారు. గుణంలేని పాలకులు కులం గొడుగు పడతారు. ప్రజలు అభివృద్ధి కావాలో అరాచకం కావాలో తేల్చుకోవాలి" అన్నారు.

### విధ్వంస పాలనను అంతం చేసేందుకు కదిలిన నాయకుడు పవన్ కళ్యాణ్ : ధూళిపాళ్ల నరేంద్ర

పొన్నూరు ఎమ్మెల్యే అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర మాట్లాడుతూ "రాష్ట్రంలో అరాచకాన్ని ఆపేందుకు, దోపిడీ, విధ్వంస పాలనను అణచివేయడానికి ముందుకు వచ్చిన నాయకులు పవన్ కళ్యాణ్ . వైసీపీ అరాచకం పరాకాష్టకు చేరి చంద్రబాబు నాయుడుని అరెస్టు చేస్తే.. అరాచకాల వైసీపీని భూస్థాపితం చేసేందుకు కలసి నడుద్దాం అని కూటమి కట్టి నడిపించిన నాయకుడు. హెలీప్యాడ్ తవ్వేస్తే ఆయన రారు అనుకున్నారు. మీరు తవ్వింది హెలీప్యాడ్ కాదు మీ గొయ్యి అని ఇక్కడికి వచ్చిన జనాన్ని చూస్తే తెలుస్తుంది" అన్నారు.

---

# హోరెత్తిన నారా రోహిత్ ఎన్నికల ప్రచారం

- పూల వర్షాలు కురిపించిన తెలుగు తమ్ముళ్లు
- పసుపు మాయంగా మారిన పశ్చిమగోదావరి
- కొవ్వూరు, గోపాలపురం నియోజకవర్గాల్లో రోడ్ షో
- తణుకు నియోజకవర్గ యువతతో ఆత్మీయ సమావేశం

**తణుకు, మహానాడు:** పశ్చిమ గోదావరి జిల్లా తెలుగుదేశం, జనసేన, బీజేపీ అభ్యర్థుల గెలుపును కాంక్షిస్తూ ప్రముఖ సినీ నటుడు నారా రోహిత్ చేపట్టిన మన కోసం మన నారా రోహిత్ పర్యటన రెండో రోజు కొనసాగింది. పశ్చిమ గోదా వరి జిల్లా కొవ్వూరు, గోపాలపురం నియోజకవర్గాల్లో నారా రోహిత్ రోడ్ షో నిర్వహించారు. నారా రోహిత్ కు కార్యకర్తలు, నాయకులు నీరాజనం పలికారు. రోడ్లన్నీ పసుపుమయంగా మారాయి. కూటమి ఎంపీ అభ్యర్థి దగ్గుపాటి పురందేశ్వరి, ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు, మద్దిపాటి వెంకటరాజు గెలిపిం చాలని కార్యకర్తలను, అభిమానులను నారా రోహిత్ కోరారు. నిలిచిపోయిన రాష్ట్రాభివృద్ధి తిరిగి అభివృద్ధి జరగాలంటే కూటమి అధికారంలోకి రావాలని, అందుకోసం ప్రజలందరూ కృషి చేయాలని కోరారు.

### మరోసారి తప్పు చేయొద్దు..

అనంతరం తణుకు నియోజకవర్గంలో పర్యటించిన నారా రోహిత్ యువతతో జరిగిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోహిత్ మాట్లాడుతూ 2019లో మనం తప్పు చేశాం. రాష్ట్రాన్ని జగన్ చేతిలో పెట్టాం. ఈసారి మీరంతా ఎంతో కష్టపడి చదువుకున్నారు. ఉద్యోగాలు రాక ఎంతో ఇబ్బందులు, కష్టాలు పడుతున్నారు. ఈ ఐదేళ్లలో మన రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదు. ఒక్క ఐటీ కంపెనీ రాలేదు. అందరూ ఆలోచించాలి. మీకు తెలిసినవారికి కూడా చెప్పండి. ఈ రాష్ట్రం బాగుపడాలంటే ఈ ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావాలి. చంద్రబాబు మళ్లీ సీఎం అవ్వాలి.



ఆయనకు తోడుగా పవన్ కల్యాణ్ ఉండాలి. అందరూ పోరాడి జగన్ అనే ఈ రాక్షసుడిని తరిమి కొట్టాలని కోరారు.

### నా మీద కేసు పెట్టారు.

టీడీపీ, జనసేన కార్యకర్తలపై అనేక తప్పుడు కేసులు పెట్టారు. నా మీద పెట్టారు. మా పెదనాన్నను అరెస్టు చేశారు. పవన్ కళ్యాణ్‌పై కూడా కేసులు పెట్టారు. వారికి తెలిసిందొక్కటే అవతలి వారిని తొక్కేయడం. కానీ వారికి తెలియదు. మనం



బంతిలాంటి వారం. వారు కిందవేసి కొడితే పైకి లేస్తాం. ఇన్ని రోజులు ఓపిక పట్టాం. ఇప్పుడు సమయం వచ్చింది. లాస్ట్ పంచ్ మనదైతే దాని కిక్కే వేరు అనే పవన్‌కళ్యాణ్ డైలాగ్ లాగ గెలుపుకు మనమే కారణం కావాలి. మన భవిష్యత్ మన చేతుల్లోనే ఉంది. అందరూ ఆలోచించుకోవాలి. ఈ పరీక్ష మీ చేతుల్లోనే ఉంది...మీ భవిష్యత్తును రాసుకొనే అవకాశం మీ చేతుల్లోనే ఉంది. సరైన నిర్ణయం తీసుకోండి...కూటమిని గెలిపించాలని కోరారు.

7
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 06, మే 2024

# నెలరోజుల్లో కూటమి ప్రభుత్వం

- సత్తెనపల్లి రూపురేఖలు మార్చేలా అభివృద్ధి పనులు
- టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, మహానాడు: సత్తెనపల్లి పట్టణం 28వ వార్డులో ఆదివారం టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. భారీ ర్యాలీతో పట్టణ కార్యకర్తలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ సత్తెనపల్లి పట్టణంలో అభివృద్ధి





జరిగిందని స్థానిక నేతలు చెబుతున్నారు. ఎక్కడ అభివృద్ధి జరిగిందో చూపించాలి. డ్రైనేజీ వ్యవస్థలు సరిగ్గా లేవు, ఆయా రంగాల్లో ప్రస్తుత ప్రభుత్వం వల్ల సత్తెనపల్లి పట్టణం వెనుకబడి ఉందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి కంటే వైసీపీ పాలనలో కొంచెం కూడా అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ప్రజలకు పథకాలు అనే పేరుతో నిలువు దోపిడీ చేస్తున్నారన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా మార్చిన జగన్ చరిత్ర హీనుడిగా మిగిలిపోతాడని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు మొత్తం ప్రస్తుత ప్రభుత్వంపై విసుకుచెంది ఉన్నారని, కూటమి రాగానే అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం అవుతా య ని తెలిపారు. సైకిల్ గుర్తుపై ఓటేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూ యాజమాన్య హక్కు
# చట్టం ప్రజల పాలిట శాపం

- రెవెన్యూ అధికారులకు అధికారంతో సమస్యలు
- రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పి.కృష్ణయ్య

గుంటూరు, మహానాడు: రాష్ట్ర ప్రభుత్వం భూ యాజమాన్య హక్కు చట్టాన్ని అమలు చేస్తే ప్రజల పాలిట శాపంగా మారుతుందని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పి.కృష్ణయ్య పేర్కొన్నారు. జనచైతన్య వేదిక హాలులో భూ యాజమాన్య హక్కు చట్టం అమలు పూర్వ పరాలు – సమస్యలు అనే అంశంపై జరిగిన చర్చా గోష్టికి జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లం రెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య ప్రసంగిస్తూ చట్టంలో చెప్పిన నిర్దిష్ట కాలంలో లీజులు, తనఖాలు, ఇతర అన్యాక్రాంతాలు, క్రయ విక్రయాలను భూమి ఆస్తి హక్కు అధికారి వద్ద నమోదు చేయడంలో ఆస్తి యాజమానులు విఫలమైతే ఆరు నెలల జైలుశిక్ష లేదా 50 వేల జరిమానా విధించడాన్ని తీవ్రంగా ఖండించారు. భూ హక్కుల నిర్ధారణ, వివాదాల పరిష్కారాలను స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన న్యాయ స్థానాల నుంచి తొలగించి ప్రభుత్వ కనుసన్నలలో పనిచేసే రెవెన్యూ అధికారులకు పూర్తి అధికారాలను సంక్రమింప చేయటం వల్ల అనేక కొత్త సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. ప్రజల ఆస్తులను రక్షించాల్సిన ప్రభుత్వాలు వాటిని భక్షించే విధంగా నిబంధనలు కొత్త చట్టంలో పొందుపరచడం ఆక్షేపణీయమన్నారు. సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్.దివాకర్‌బాబు ప్రసంగిస్తూ భూహక్కు కొత్త చట్టం దళితులు, గిరిజనులు, బలహీనవర్గాల వారు, నిరక్షరాస్యుల ప్రయోజనాలను దెబ్బ తీస్తుందన్నారు. లబ్ధిదారుల పేర్లలో మార్పులు, చేర్పులు సంబంధిత రిజిస్టర్‌లో చేర్చినప్పుడు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కేవలం ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ప్రకటించి చేతులు దులుపుకోవడం హాస్యాస్పదమన్నారు.

### ఎక్కడా లేని చట్టం ఇక్కడ ఎందుకు?

జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ ప్రజలలో ఎలాంటి చర్చ జరపకుండా హడావుడిగా భూహక్కు చట్టాన్ని తీసుకురావడాన్ని ప్రశ్నించారు. దేశ వ్యాప్తంగా ఏ రాష్ట్రంలో అమలు చేయకపోయినా ఇక్కడ దేనికోసమని ప్రశ్నించారు. అధికార పార్టీకి కొమ్ముకాస్తున్న




రెవెన్యూ యంత్రాంగం చేతిలో భూహక్కు చట్టాన్ని ఉంచటం, న్యాయవ్యవస్థను దూరంగా ఉంచటం సహేతుకం కాదన్నారు. ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు సుంకర రాజేంద్రప్రసాద్ ప్రసంగిస్తూ ఉన్నత న్యాయస్థానాలు భూహక్కు విషయాలలో ఇచ్చిన తీర్పులను ఏడు రోజులలో అధికారుల వద్ద నమోదు చేసుకోకపోతే ఆ తీర్పులను అంగీకరించలేమని పేర్కొనడం రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలుగుతుందన్నారు. భూ హక్కుదారులు అధికారుల వద్ద తగిన దరఖాస్తులు చేసుకున్న తర్వాత రెండేళ్ల తర్వాత మాత్రమే వారికి యాజమాన్య హక్కు గుర్తించబడుతుందని చెప్పడం ద్వారా వారు రుణాలు పొందడానికి, క్రయవిక్రయాలకు అవకాశం కోల్పోతారని తెలిపారు. హైకోర్టు న్యాయవాది నర్రా శ్రీనివాసులు ప్రసంగిస్తూ ప్రపంచ బ్యాంక్ ఆదేశాలకు అనుగుణంగా నీతి ఆయోగ్ రూపొందించిన నమూనా చట్టానికి మరిన్ని కఠిన నిబంధనలు పొందుపరిచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూ హక్కు చట్టాలను రూపొందించడాన్ని అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, పౌర హక్కుల సంఘం నేత పి.రాజారావు, ప్రోగ్రెసివ్ ఫోరం నేత పి.వి.మల్లికార్జున రావు, మానవత చైర్మన్ పావులూరి రమేష్, రేటు పేయర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఓ.నారాయణ రెడ్డి, ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ డి.ఎ.ఆర్.సుబ్రహ్మణ్యం, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కె.వి.కె.సురేష్, చిగురుపాటి రవీంద్రబాబు, చుక్కపల్లి రమేష్, హైకోర్టు న్యాయవాది వి.వి.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# యాదవులకు అండగా ఉంటా..

## విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి

విజయవాడ, మహానాడు: యాదవుల కష్టసుఖాల్లో అండగా ఉంటానని విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి అన్నారు. పశ్చిమ నియోజకవర్గ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు నమ్మి భానుప్రకాష్ యాదవ్ ఆధ్వర్యంలో భవానిపురంలోని ఓ ఫంక్షన్ హాలులో ఆదివారం యాదవుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సుజనా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. యాదవులు విశ్వాసానికి మారుపేరని, వారిని ఆర్థికంగా ఉన్నత స్థానానికి తీసుకువచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని చెప్పారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సంక్షేమ పథకం అందరికీ అందేలా చర్యలు తీసుకుంటానన్నారు.

విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని అనుసంధానం చేసి మౌలిక వసతుల ప్రాధాన్యమే ధ్యేయంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. యాదవ సామాజిక వర్గీయులను అన్ని విధాలుగా అండగా ఉంటానని, ప్రతి ఒక్కరు మనస్ఫూర్తిగా దీవించి కమలం గుర్తుకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సుజనాకు యాదవులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ ఎమ్మెల్యే ముద్రబోయిన వెంకటేశ్వరరావు, ఒంగోలు టీడీపీ పార్లమెంట్ పరిశీల కులు నూకసాని బాలాజీ, ఓబీసీ జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎలగల నూకానమ్మ, కోరాడ ఫౌండేషన్ అధినేత కోరాడ విజయ్ కుమార్, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, యాదవ సంఘం ప్రతినిధులు రవికృష్ణ కాకు, మల్లికార్జున యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపైనే రెండో సంతకం

- ఆర్యవైశ్యుల సమావేశంలో ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట, మహానాడు: కూటమి అధికారంలోకి వచ్చాక జూన్-4 తర్వాత ముఖ్యమంత్రిగా చంద్రబాబు రెండవ సంతకం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపైనే చేస్తారని చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. జనం భూములు, ఆస్తులను కబ్జాకోరుల పరం చేసే దొంగ చట్టంపై ఒక్క క్షణం కూడా ఉపేక్షించబోమని చంద్రబాబు స్పష్టమైన హామీఇచ్చారని గుర్తు చేశారు. ఆదివారం చిలకలూరిపేట వాసవీ గ్రాండ్స్‌లో ఆర్య వైశ్యల ఆత్మీయ సమావేశంలో లావు రత్తయ్యతో కలిసి ఆయన ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో స్పష్టంగా చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కన్వీనర్ జయరామిరెడ్డి, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకురాలు దాసరి ఉషారాణి, గోనుగుంట్ల కోటేశ్వర రావు, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# నా అల్లుడి వెనుక పవన్‌కళ్యాణ్, బాబు

- ఓటమి భయంతో దుష్ప్రచారం చేయిస్తే భయపడతానా
- నా కుమార్తె పిల్లలతో నా సంరక్షణలో ఉంది
- ఎన్నికల వేళ నీచ రాజకీయాలు మానుకోండి
- రాజకీయ లబ్ధి కోసమే కుటుంబ విషయాల్లో జోక్యం
- సత్తెనపల్లి వైసీపీ అభ్యర్థి అంబటి రాంబాబు

సత్తెనపల్లి, మహానాడు: సత్తెనపల్లి వైసీపీ కార్యాలయంలో వైసీపీ అభ్యర్థి అంబటి రాంబాబు ఆదివారం విలేకరుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో తన అల్లుడు చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. తెలుగుదేశం పార్టీకి సంబంధించిన టీవీ చానల్స్ సోషల్ మీడియాలో నా రెండో అల్లుడు డాక్టర్ నా మీద చేసిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. కొన్ని టీవీలు ప్రచారం కూడా చేశాయి. కొన్ని చానల్స్ ఫోన్ చేసి వివరణ అడిగాయి. ఇది నా కుటుంబ విషయమని చెప్పాను. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పొన్నూరు వచ్చి మా అల్లుడు విషయాన్ని కామెంట్ చేశాడు. ఆ మీటింగ్‌లో జనం కూడా పెద్దగా లేరు. ఆయన మాట్లాడిన తర్వాత అందరి కీ చెప్పాలనే ఉద్దేశంతో మీడియా సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నా రెండో కుమార్తెకు ఇద్దరు పిల్ల లు. ఒక బాబు, పాప. కుటుంబంలో వివాదం రావటం వల్ల నా కూతురు, పిల్లలు నా సంరక్షణలో ఉన్నారు. నా రెండో అల్లుడు ఎటువంటి సాయం చేయకుండా వదిలేశాడు. కూకట్‌పల్లి కోర్టులో డైవర్స్ కోసం అప్లై చేసుకున్నాడు. ఇది పూర్తిగా నా కుటుంబ విషయం. ఎన్నికలు ఉన్న సందర్భంలో నేను దుర్మార్గుడిని, దుష్ట డినని నా అల్లుడు చెబుతున్నాడు. పవన్‌కళ్యాణ్‌ను కలుస్తాను చంద్రబాబును కలుస్తానని బెదిరించాడు. కుమార్తె, పిల్లల భవిష్యత్తు తేలాలి కదా అందుకే చెప్పదలచుకోలేదు.



నా కూతురు తన కాళ్ల మీద తను నిలబడాలన్న ఉద్దేశంతో చదివించాను. ఆమె ఇప్పుడు ఉద్యోగం చేస్తోంది. నా కూతురుని, పిల్లలను వదిలేసిన దుర్మార్గుడు నా అల్లుడు మాటల వెనక పవన్‌కళ్యాణ్ ఉన్నాడు..చంద్రబాబు సపోర్ట్ చేస్తున్నాడు...ఇది దుర్మా ర్గం కాదా అని ప్రశ్నించారు. ఫ్యామిలీ విషయం తీసుకొచ్చి రాజకీయ లబ్ధి పొందాలనుకోవడం దుర్మార్గమన్నా రు. సత్తెనపల్లిలో ఓడిపోతున్నారని తెలిసిన తర్వాత ఇటువంటి చవకబారు ఎత్తుగడలు వారిద్దరూ కలిసిక ట్టుగా ఆడుతున్న నాటకం. నా అల్లుడు వీడియో చేసి టీవీ 5, ఏబీఎన్ లైవ్ ఇస్తాడు. పవన్ కళ్యాణ్ పొన్నూరులో మాట్లాడుతాడు. దుర్మార్గమైన రాజకీయాలు చేస్తున్నారు. నేను మాట్లాడితే అందరి కుటుంబాల్లో వివాదా లు ఉన్నాయి. నా అల్లుడితో పోస్ట్ చేయించి జై కన్నా అని పోస్టు చేస్తారా. చీప్ రాజకీయాలకు భయపడను. ఎక్కడా తగ్గేదిలేదని స్పష్టం చేశారు. కోడెల కుటుంబ వివాదంలో నేను ఎంటర్ అవ్వలేదు. నీచ రాజకీయాలు లతో దృష్టిమార్చాలని అనుకుంటున్నారు. పవన్, బాబుకు చెబుతున్నా... నీచమైన రాజకీయాలు చేయవద్దు. ఎన్నికల కీలకమైన సమయంలో పవన్, బాబు నా అల్లుడిలో పరకాయ ప్రవేశం చేస్తున్నారని మండిపడ్డారు.

# పవన్‌కళ్యాణ్ మానవతావాది...నేనూ అభిమానినే..

- జనసైనికులకు అండగా ఉంటా..కూటమిని గెలిపించండి
- విజయవాడ పశ్చిమ బీజేపీ అభ్యర్థి సుజనాచౌదరి

విజయవాడ, మహానాడు: ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయం కోసం బీజేపీ, టీడీపీ, జన సేన కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి పిలుపునిచ్చారు. ఆదివారం విజయవాడ సితార కన్వెన్షన్ హాలులో జనసేన పార్లమెంట్ కోఆర్డినేటర్ అమ్మిశెట్టి వాసు ఆధ్వర్యంలో జనసేనలో భారీ ఎత్తున చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమానికి సుజనాచౌదరి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్డీఏ కూటమి విజయం కోసం కులమతాలకు అతీతంగా ప్రతిఒక్కరూ ఐక్యంగా కలిసి రావాలన్నారు.

పవన్ కళ్యాణ్ గొప్ప మానవతావాది, తాను కూడా పవన్ అభిమానినేనని తెలిపారు. జగన్ పాలనపై ప్రజలందరూ విసిగిపోయి ఉన్నారన్నారు. వైసీపీ దుష్ట పాలనను వదిలించు కోవడానికి ఎన్నికల కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని చెప్పారు. నియోజవర్గంలోని అన్ని వర్గాల వారు తమకు స్వచ్ఛందంగా మద్దతు ఇస్తున్నారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయబోనని సుజనా హామీ ఇచ్చారు. ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జనసేన నేత అమ్మిశెట్టి వాసు మాట్లాడుతూ కూటమి విజయంతోనే ఏపీ అభివృద్ధి ఆధారపడి ఉందని, చంద్రబాబును ముఖ్యమంత్రిగా గెలిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు.

సుజనా చౌదరి లాంటి వ్యక్తులు పశ్చిమ నియోజకవర్గానికి రావడం అదృష్టంగా భావిస్తున్నానని జనసేన శ్రేణులు ఆయన విజయానికి కృషి చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, జనసేన ప్రచార కమిటీ కోఆర్డినేటర్ తిరుపతి సురేష్, జాయింట్ సెక్రెటరీ గన్నుశంకర్, కృష్ణా పెన్నా మహిళా విభాగం కోఆర్డినేటర్ మల్లెపు విజయలక్ష్మి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్మెస్ బేగ్, జనసేన డివిజన్ అధ్యక్షుడు కూరాకుల సురేష్, బేవర శ్రీనివాస్, లింగం శివప్రసాద్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



8
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 06, మే 2024




# వచ్చేది ఎన్డీయేనే... ప్రధాని మళ్లీ మోదీనే...











(మొదటిపేజీ తరువాయి..)

బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. అమిత్ షా కూడా తాము అమరావతికి కట్టుబడి ఉన్నామని స్పష్టంగా చెప్పారు. మన ఆశలను చంపిన దుర్మార్గుడు ఈ జగన్ రెడ్డి. మళ్లీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పదేళ్ల తర్వాత కూడా మన రాజధాని ఏదో చెప్పుకోలేం.

### పోలవరాన్ని విధ్వంసం చేశారు

పోలవరాన్ని పూర్తి చేసేందుకు ప్రధానమంత్రి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పుడు అమిత్ షా కూడా చెప్పారు. అవినీతికి పాల్పడి జగన్ పోలవరంను నాశనం చేశారు. అధికారంలోకి వచ్చాక పోలవరాన్ని పూర్తి చేస్తాం. హంద్రీ-నీవా పూర్తిచేసి అనంతపురంలో ప్రతి ఎకరాకు నీళ్లిచ్చే బాధ్యత మాది. హంద్రీ-నీవా, గొల్లపల్లి రిజర్వాయర్ పూర్తి చేయడం వల్ల కియా మోటర్స్ వచ్చింది. ప్రతి ఎకరాకు నీళ్లిచ్చి ఉంటే అనంతపురం బ్రహ్మాండంగా అభివృద్ధి జరిగేది. పోలవరం ప్రాజెక్టును గోదావరిలో కలిపేసిన దుర్మార్గుడు ఈ జగన్మోహన్ రెడ్డి.

### ప్రాజెక్టుల పూర్తికి రూపాయి అయినా ఖర్చు చేశారా?

గత ఐదేళ్లలో సీమతో పాటు అనంతపురంలో ఒక్క ప్రాజెక్టున్కెనా పూర్తి చేశారా? ప్రాజెక్టులపై రూపాయి అయినా ఖర్చు చేశారా? కీలకమైన సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ అటకెక్కించారు. మన ప్రభుత్వం రాగానే నదులు అనుసంధానం పూర్తి చేస్తాం. ప్రజాగళం పేరుతో మేనిఫెస్టో తెచ్చాం...అంతక ముందు సూపర్ సిక్స్ ప్రకటించాం. ఇందులోని హామీలు ప్రజలకు ఉపయోగపడతాయి. టీడీపీ హయాంలో డ్వాక్రా సంఘాలు పెట్టాం. మహిళలను మరింత అభివృద్ధి చేసేందుకు నరేంద్ర మోదీ 'మోదీ గ్యారంటీ' తెచ్చారు. రాష్ట్రంలో మహిళల అభివృద్ధి కోసం చాలా కార్యక్రమాలు తీసుకొచ్చాం. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు రావాలనే కల త్వరలోనే నెరవేరబోతోంది. మహాశక్తి కార్యక్రమంతో ఇంట్లో ఎంతమంది ఉన్నా ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఇస్తాం. తల్లికి వందనం ద్వారా చదువుకునే ఒక్కో విద్యార్థికి రూ.15 వేలు...ఇద్దరుంటే రూ.30 వేలు, ముగ్గురుంటే రూ.45 వేలు ఇచ్చి ప్రతి బిడ్డనూ చదివించే బాధ్యత తీసుకుంటాం. 'దీపం' పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం.

### పెట్టుబడులన్నీ తరిమేశారు

వైసీపీ ప్రభుత్వం పరిశ్రమలన్నీ తరిమేసింది. ఐదేళ్లుగా ఒక్క డీఎస్సీ లేదు. అధికారంలోకి రాగానే మొదటి సంతకం మెగా డీఎస్సీపైనే పెడతాం. సంవత్సరానికి 4 లక్షల చొప్పున ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పి స్తాం. ఉద్యోగం వచ్చే వరకు నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3 వేలు ఇచ్చే బాధ్యత నాది. నిర్వీర్యమైన యువత భవిష్యత్తును బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దుతా. రాష్ట్రంలో యువత ఉద్యోగాల కోసం వేరే రాష్ట్రానికి వెళ్లే అవసరం ఇకరాదు.

### అనంతపురంను హార్టికల్చర్ హబ్‌గా మార్చుతాం

కేంద్ర ప్రభుత్వం రైతులకు ఏటా రూ.6 వేలు సాయం చేస్తోంది. రాష్ట్రంలో రైతులకు ఈ ప్రభుత్వంలో గిట్టుబాటు ధర రాలేదు. జగన్మోహన్ రెడ్డి రూ.12,500 ఇస్తానని హామీ ఇచ్చి రూ.7,500కు కుదించారు. కేంద్రం ఇచ్చే డబ్బులను కూడా ఇవ్వకుండా రైతులను మోసం చేశారు. కేంద్రం ఇచ్చే డబ్బులు, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే డబ్బులు కలిపి రూ.20 వేలు ఇచ్చే బాధ్యత నాది. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. బిందు సేద్యం, తుంపర సేద్యం మళ్లీ తీసుకొస్తాం. 90 శాతం సబ్సిడీతో అనంతపురాన్ని హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతా.

### రాజకీయ లబ్ధికోసం వృద్ధుల ఉసురుతీసుకుంటున్నారు


వృద్ధులు, దివ్యాంగులకు మొట్టమొదటి సారిగా పెన్షన్ ఇచ్చింది ఎన్టీఆర్. 2014లో రూ.200 పింఛన్‌ను రూ.2 వేలు చేసింది టీడీపీనే. మన ప్రభుత్వం రాగానే నెలకు రూ.4 వేల పెన్షన్ ఇస్తాం. పెంచిన పెన్షన్‌ను ఏప్రిల్, మే, జూన్ నెలకు కలిపి అందిస్తాం. దివ్యాంగులకు రూ.6 వేలకు పెంచి ఇస్తాం. అవయవాలు కోల్పోయిన వారికి రూ.15 వేలు ఇచ్చే బాధ్యత తీసుకుంటాం. ఈ సైకో జగన్ రాజకీయ లబ్ధి కోసం శవరాజకీయాలు చేస్తున్నారు. పండుటాకులను పొట్టన పెట్టుకుంట న్నాడు. సచివాలయ ఉద్యోగులతో ఇంటిం టికీ పింఛన్ అందించవచ్చు...కానీ రాజకీయ లబ్ధి కోసం 33 మంది వృద్ధులను పొట్టన పెట్టుకున్నాడు. శవ రాజకీయాలు చేసే ముఖ్యమంత్రిని ఇంటికి పంపించాలి.

### ఏకపక్షంగా ఎన్డీయే గెలుపు

2014లో తండ్రి చావును అడ్డుపెట్టుకుని ఓట్లు అడగడానికి వచ్చాడు. 2019లో బాబాయి హత్యను అడ్డుపెట్టుకుని ఓట్లు అడిగాడు. 'హూ కిల్డ్ బాబాయ్' అని జగన్ రెడ్డిని అడుగుతున్నా. బాధితులనే నిందితులుగా చేరుస్తున్నారు. వివేకా హత్య కేసులో న్యాయం కోసం పోరాడుతున్న సునీతను అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. గత ఎన్నికల్లో కోడికత్తి డ్రామా ఆడారు. తర్వాత గులకరాయి డ్రామా ఆడారు. ఇప్పుడు వృద్ధు లను చంపేసి శవ రాజకీయాలు చేస్తున్నారు. రానున్న వారం రోజులు చాలా ముఖ్యం. ఈ వారంలో ఓడిపోతామని జగన్ రెడ్డికి అర్థమైంది. సర్వేలన్నీ ఏకపక్షంగా ఎన్డీయే కూటమికి అనుకూలంగా వస్తున్నాయి.

### రాష్ట్రానికి పట్టిన శని మే 13తో విరగడ

రాష్ట్రానికి పట్టిన శని మే 13తో విరగడైపోతుంది. క్లాస్ వార్ అంటున్న జగన్ రెడ్డి...క్యాష్ వార్ గురించి చెప్పాలి. రాష్ట్ర సంపద మొత్తాన్ని జగన్ రెడ్డి అండ్ కో దోచేశారు. రాష్ట్రంలో అతిపెద్ద స్కామ్ లిక్కర్ స్కామ్. గత



ప్రభుత్వంలో క్వార్టర్ లిక్కర్ ధర రూ.60 ఉంటే నేడు రూ.200లకు అమ్ముతున్నారు. ఒక్కో క్వార్టర్‌పై రూ.140 తాడేపల్లి ప్యాలెస్‌కు పోతోంది. ఏపీలో అమ్మే మద్యం జగ్గూ భాయ్ మద్యం. తయారీ, సరఫరా, హోల్ సేల్




అమ్మకం, షాపుల్లో అమ్మకం మొత్తం జే గ్యాంగ్ చేస్తోంది. ఈ అమ్మకాల వ్యవహారంలో ఆన్‌లైన్ పేమెంట్లు లేకుండా చేశారు. రోడ్లపై చిన్నచిన్న బడ్డీ కొట్లలో ఆన్‌లైన్ పేమెంట్లు పెడుతుంటే...రాష్ట్ర ప్రభుత్వం మద్యం దుకాణాల్లో ఆన్‌లైన్ తీసేసి కేవలం క్యాష్ మాత్రమే ఎందుకు తీసుకుంటోంది? జగన్ రెడ్డి సమాధా నం చెప్పాలి. ఎందుకంటే మద్యంపై కమీషన్ ప్రతిరోజు తాడేపల్లి కొంపకు వెళుతోంది.

### నువ్వు భూములు ఇచ్చేవాడివి కాదు...దోచేవాడివే

గత పాలనలో ట్రాక్టర్ ఇసుక వెయ్యి రూపాయలకు ఇస్తే...నేడు రూ.5 వేలు చేసి దోచుకుంటున్నారు. మేం అధికారంలోకి వచ్చాక ఉచిత ఇసుక విధానాన్ని తీసుకొస్తాం. ఇసుకపై రాష్ట్ర ప్రజలకు స్వేచ్ఛనిస్తాను. లేపాక్షి భూములను జగన్ రెడ్డి దోచేయాలని చూస్తున్నాడు. ఇడుపులపాయలో భూములను కొట్టేశారు. రాష్ట్ర ప్రజల భూములపై జగన్ రెడ్డి పెత్తనం ఏంటో అర్థం కావడం లేదు? ప్రజల ఆస్తులకు సంబంధించిన పట్టాదారు పుస్తకాలపై జగన్ బొమ్మలేంటి? ఈ భూములు ప్రజలకు జగన్ ఇచ్చాడా? వాళ్ల నాన్న ఇచ్చాడా? వాళ్ల తాత ఇచ్చాడా? వాళ్ల నానమ్మ ఇచ్చిందా? వాళ్ల అమ్మమ్మ ఇచ్చిందా? మరి అతని ఫొటోలు మన ఆస్తులపై ఏంటి? మన ఆస్తులపై తన ఫొటో చూసి ప్రజలు భయపడాలా? లేక జగన్ రెడ్డి ఫొటో చూడగానే గొడ్డలి గుర్తుకు రావాలా?

### మన ఆస్తుల అమ్మకానికి జగన్ అనుమతి కావాలా?

మన ఆస్తులు మనం అమ్ముకోవాలంటే జగన్ రెడ్డి అను మతి కావాలంట. మన ఆస్తులకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు తన దగ్గర పెట్టుకుని మనకు జెరాక్స్ కాపీలు ఇస్తామని చెబుతున్నారు. ఈ జెరాక్స్ కాపీ ఎందుకు పని కొస్తుంది? మూతి తుడుచుకోవడానికి తప్ప? మనల్ని జగన్‌రెడ్డి బానిసలు అనుకుం టున్నాడు. రానున్న ఎన్నికల్లో ఒక్కొక్కరు ఒక్కొక్క దెబ్బ కొడితే జగన్ రెడ్డి గూబ గుయ్ అనాలి. మనం ఏమీ చేయలేమనే చిన్న చూపుతో మన ఆస్తులకే టెండర్ పెట్టాలని చూస్తున్నాడు. సైకో జగన్‌ను వచ్చే ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడిరచి వైసీపీని, జగన్‌ను భూస్థాపితం చేస్తామని గుర్తుపెట్టుకోవాలని హెచ్చరిస్తున్నా. చేనేత కార్మికులు ధర్మవరంలో అధికంగా ఉన్నారు. ఇప్పటికే బీసీ డిక్లరేషన్ ఇచ్చాం. బీసీలకు ఐదేళ్లలో రూ.1.50 లక్షల కోట్లు ఖర్చుపెడతాం. ఆదరణ పథకం కింద సంవత్సరానికి రూ.5 వేల కోట్లు ఖర్చుపెడతాం. స్వయం ఉపాధికి సంవత్సరానికి రూ.10 వేల కోట్లు ఖర్చుపెడతాం. టీడీపీకి వెనుకబడిన వర్గాలే కంచుకోట. ధర్మవరం ప్రజలు టీడీపీని ఆదరించారు. చేనేత పరిశ్రమను ప్రోత్సహించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. మీరు జీఎస్టీ కడితే తిరిగి ఇప్పించే బాధ్యతను నేను తీసుకుంటాను. చేనేత కార్మికులకు సంవత్సరానికి రూ.24 వేలు మీ అకౌంట్లలోకి వేస్తాం. పవర్ లూమ్‌లకు 500 యూనిట్ల విద్యుత్, హ్యాండ్ లూమ్‌కు 200 యూనిట్లు కరెంటును ఉచితంగా అందిస్తాం. నాయీ బ్రాహ్మణులకు ఆదాయం బాగుండే దేవాలయాల్లో కనీస వేతనం రూ.25 వేలు ఇప్పిస్తాం, షాపులకు 200 యూనిట్లు కరెంటు ఉచితంగా అందిస్తాం.

### గుడ్ మార్నింగ్ ఎమ్మెల్యేకు...గుడ్ నైట్ చెప్పాలి

ఎస్సీల్లో ఏబీసీడీ కేటగిరీని జిల్లాల వారీగా తీసుకొస్తాం. అనంతపురం పార్లమెంటు అభ్యర్థి పార్థసారథిని, ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్ యాదవ్‌ను గెలిపించాలి. ధర్మవరానికి ఏం కావాలో చేస్తామని అమిత్ షా ప్రకటించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ధర్మవరాన్ని అభివృద్ధి చేస్తాం. ధర్మవరంలో కేతిరెడ్డి... గుడ్ మార్నింగ్ రెడ్డి ఉన్నాడు..ఇతనికి ధర్మవరం ప్రజలు శాశ్వతంగా గుడ్ నైట్ చెప్పాలి. గుర్రం మీద స్వారీలు చేస్తాడు, భూములన్నీ సర్వే చేస్తాడు...ఆ తర్వాతి రోజు ఆ భూములన్నిటినీ మింగేస్తాడు. ఎర్రగుట్టను మింగేసిన అనకొండ కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి. గుప్త నిధుల కోసం అమ్మవారి ఆలయాన్ని పడగొట్టిన దుర్మార్గు డు కేతిరెడ్డి. సోలార్ కంపెనీల వద్ద మామూళ్లు వసూలు చేశాడు. ఉప్పలపాడు రీచ్ నుంచి లక్షల విలువ చేసే ఇసుకను బెంగళూరుకు తరలించి అమ్ముకుంటున్నాడు. పరిటాల శ్రీరామ్ మీ అందరి కోసం పని చేస్తున్నాడు... పొత్తులో భాగంగా బీజేపీ నుంచి సత్యకుమార్ యాదవ్‌కు త్యాగం చేసిన వ్యక్తి శ్రీరామ్‌ను గుర్తపెట్టుకుంటా... తగిన గుర్తింపునిస్తాం. రాజకీయంగా పైకి తీసుకొస్తా. ఆ బాధ్యతను నేను చూసుకుంటా. పార్టీని అభిమానించే వాళ్లంతా సత్యకుమార్ యాదవ్‌కు ఓటు వేయాలి..కమలం గుర్తుపై ఓటు వేయాలని కోరుతున్నాను. సత్యకుమార్ యాదవ్ గెలిస్తే ఇది మూడు పార్టీల విజయం అవుతుంది.

### ధర్మవరానికి ఈ హామీలు ఇస్తున్నా

చేనేత కార్మికులకు కామన్ వర్క్ షెడ్లు ఏర్పాటు చేస్తాం. పెండిరగ్‌లో ఉన్న టిడ్కో ఇళ్లను పూర్తిచేసి లబ్ధిదారులకు అందిస్తాం.జిల్లేడుపల్లి ప్రాజెక్టు నిర్వాసితలకు పరిహారం చెల్లిస్తాం. చిత్రావతి నదికి ఆనుకుని ఉన్న పొలాల్లో అక్రమంగా జరుగుతున్న ఇసుక తవ్వకాలను అరికడతాం. రాబోయే రోజులన్నీ మంచిరోజులే... మంచి శకునాలే..గెలుపు మనదే...ప్రమాణ స్వీకారానికి ముహూర్తం పెట్టుకోవడమే తరువాయి.

### వైసీపీ విముక్త రాష్ట్రం కావాలి

రానున్న వారంరోజులు ఏమరుపాటుగా ఉండొద్దు..జగన్ రెడ్డి మాయ వేషాల్లో వస్తాడు. దౌర్జన్యాలు, కుట్రలు, కుతం త్రాలు చేస్తాడు. రేపో, ఎల్లుండో ఏం చేస్తాడో మన ఊహకు అందడం లేదు. జగన్ రెడ్డి గులకరాయి డ్రామాను మీరంతా చూశారు. అప్పకటిప్పుడు కరెంటు పోవడం, గులకరాయి తగిలి మాయమైపోవడం..5 నిమిషాల్లో ప్లకార్డులు రావడం, హత్యాయత్నం జరిగిందని డ్రామాలాడడం. జగన్ రెడ్డికి కోపం వస్తే గతంలో తన ఇంట్లో టీవీలు పగిలేవి..నేడు తన ఫ్రస్టే షన్‌కు ఇంట్లో ఏం పగులుతాయో అర్థం కాని పరిస్థితి. మీరే ఊహించుకోండి. మానసిక పరిస్థితి అర్థం కాని వ్యక్తి ముఖ్య మంత్రి అయితే రాష్ట్ర భవిష్యత్తు ఏమవుతుందో మీరే ఊహించుకోవాలి. రాష్ట్రంలో వైసీపీని ఇంటికి పంపాలి...వైసీపీ విముక్త రాష్ట్రంగా ఏపీని తయారు చేయాలి. మీ అందరి భవి ష్యత్తును జాగ్రత్తగా చూసుకునే బాధ్యత నాది అని చంద్రబాబు హామీ ఇచ్చారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144